




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 13-6-2025 పేజీలు: 18




# ఫార్మా కంపెనీల్లో మృత్యుఘోష..!

- పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఘోర ప్రమాదం
- తాజాగా ఎస్ఎస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో గ్యాస్ లీక్
- ఇద్దరు మృతి,మరొకరి పరిస్థితి విషమం
- కంపెనీ నిర్లక్ష్యం అంటున్న యూనియన్ నేతలు
- బుట్ట దాఖలు అవుతున్న కమిటీ నివేదికలు..!
- నిపుణుల పర్యవేక్షణ జాడ ఎక్కడ ?..
- బాధితులకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగట్టిన గుడివాడ అమర్‌నాథ్
- బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్న హోం మంత్రి అనిత

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖపట్నం జిల్లాలో, ముఖ్యంగా పరవాడ , అచ్యుతాపురం ప్రాంతాల్లో ఫార్మా కంపెనీలలో వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రియాక్టర్లు, బాయిలర్లు పేలి ప్రమాదాలు జరుగుతున్నాయి. కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. కొన్ని సందర్భాల్లో విషవాయువుల లీక్ వలన కూడా పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాల నివారణకు అంటే కంపెనీల యాజమాన్యాలు కానీ ప్రభుత్వాలు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా ప్రమాదం (తరువాయి 2వ పేజీలో)






గురువారం ఎస్ఎస్ ఫార్మాస్యూటికల్స్‌లో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన శరగడం కుమార్, పరిమి చంద్రశేఖర్

## యోగా డే కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు




- 108 పర్యాటక ప్రాంతాల్లో యోగా డే కార్యక్రమాలు
- కార్యక్రమానికి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని
- కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో వరుస సమీక్షలు..!
- ఏర్పాట్లో అని శాఖల అధికారులు నిమగ్నం
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం యోగ డే దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సలహాలు చేస్తుంది. గత కొద్దిరోజుల క్రితమే సంబంధిత అధికారులకు ఈ కార్యక్రమం ఏర్పాటుకు సంబంధించి మౌఖిక ఆదేశాలు జారీ చేయడం జరిగింది.జిల్లాస్థాయి అధికారులే కాదు రాష్ట్ర అధికారులు కూడా ఈ పనులలో నిమగ్నమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం మరింతగా గ్రాండ్ గా నిర్వహించేందుకు (తరువాయి 7వ పేజీలో)

## సీఎం చంద్రబాబు విశాఖ పర్యటన రద్దు



**విశాఖపట్నం, జూన్ 12 , మేజర్ న్యూస్:** విశాఖలో నిర్వహిస్తున్న న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది. అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో విశాఖ కార్యక్రమం రద్దు అయింది. అలాగే ప్రమాదం కారణంగా నేటి కి వాయిదా పడిన 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం కూడా రద్దు అయింది.



# విశాఖ నుంచి విమానాలు రయ్...రయ్...

- పెరుగుతున్న అంతర్జాతీయ విమాన సర్వీసులు
- నేటి నుంచి అబుదాబీ సర్వీస్ ప్రారంభం
- అలాగే దేశీయ విమానయానం పరుగులు
- ఈ నెల 15 నుంచి విశాఖ-భువనేశ్వర్‌కు సర్వీస్
- ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు
- భోగాపురంపై విదేశీ విమానయాన సంస్థల ఆసక్తి
- పెట్టుబడులు పెట్టేందుకు ఖతర్ ఏవియేషన్ ఫండ్ అంగీకారం

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నుంచి విమానయానం పరుగులు పెడుతోంది. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ విమాన సర్వీసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఫలితంగా విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి ఎక్కువైంది. ఆర్థిక, పర్యాటక రాజధానిగా ఎదుగుతున్న విశాఖ నుంచి రాకపోకలు సాగించే వారి సంఖ్య ఊపందుకుంటోంది. దేశీయంగా ముంబై, బెంగుళూరుతో పాటు అంతర్జాతీయంగా సింగపూర్, బ్యాంకాక్, కౌలాలంపూర్‌లకు 80 శాతానికి పైగా ఆక్యుపెన్సీ నమోదవుతోంది. దీంతో ఇతర విదేశీ విమానయాన సంస్థలు కూడా విశాఖ నుంచి కొత్త సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.

ఈ క్రమంలో శుక్రవారం నుంచి విశాఖ-అబుదాబి విమాన సర్వీస్ ప్రారంభం కానుంది. దీంతో పాటు ఈ నెల 15 నుంచి దేశీయ విమాన సర్వీసు కూడా అందుబాటులోకి రానుంది. ఇదిలా ఉంటే.. ఇంకా ప్రారంభం కాని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులో పెట్టుబడులు పెట్టేందుకు అప్పుడే విమానయాన సంస్థలు పోటీ పడుతుండడం గమనార్హం.

### విశాఖ నుంచి అబుదాబి..

విశాఖ నుంచి అబుదాబీకి శుక్రవారం నుంచి అంతర్జాతీయ నాన్‌స్టాప్ విమాన సేవలు ప్రారంభం కానున్నాయి. ఇండిగో విమానయాన సంస్థ సోమవారం, బుధవారం, శుక్రవారం, ఆదివారాల్లో ఈ సర్వీసులు నడపనున్నాయి. అబుదాబిలో మన స్థానిక కాలమానం ప్రకారం అర్థరాత్రి 2.35 గంటలకు బయలుదేరి విశాఖ విమానాశ్రయానికి ఉదయం 8.20 గంటలకు చేరుకుంటుంది. తిరిగి విశాఖ నుంచి ఉదయం 9.50 అబుదాబికి బయలుదేరుతుంది. (తరువాయి 7వ పేజీలో)

## కంటైనర్ లారీ ఢీకొని అన్నా చెల్లెలు మృతి



**గాజువాక, జూన్ 12, మేజర్ న్యూస్:** గాజువాక తుంగ్లం రైల్వే గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్న, చెల్లెలు మృతి చెందారు. గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న అన్న చెల్లెలను కంటైనర్ ఢీకొనడంతో గొంప గీత (27) అక్కడికక్కడే మృతి చెందింది. గాయాల పాలైన సతీష్(30)ను వైద్య చికిత్సల కోసం హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతి చెందారు.

# ఫార్మా కంపెనీల్లో మృత్యుఘోష.!





(మొదటి పేజీ తరువాయి)

జరిగితే సంఘటన స్థలాన్ని సందర్శించడం అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని కొన్ని ప్రకటనలు చేయడం చేస్తున్నారు తప్ప ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కార మార్గాలను చూడటం లేదు. దీంతో ఇక్కడ పనిచేసే కార్మికులు ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే భయంతో ఉన్నారు. ఇప్పటికే ఇక్కడ కొన్ని ఫార్మా కంపెనీలలో కొన్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాలలో కొందరు మృత్యువాత పడటం మరికొందరు క్షతగాత్రులు కావడం జరిగింది. గత ప్రమాదాలలో పరవాడ జేఎన్ ఫార్మాసిటీలో రెండు పరిశ్రమల్లో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి, ఇద్దరు మరణించారు, ఐదుగురు గాయపడ్డారు. పరవాడలో రక్షిత్ డ్రగ్స్ ఫార్మా కంపెనీలో విషవాయువులు లీక్ కావడంతో ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అచ్యుతాపురం సెజ్‌లోని విజయశ్రీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించింది. సాహితి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో నలుగురు మరణించారు. ఆల్కలీ మెటల్స్ ఫార్మాలో మిథైల్ నైట్రేట్ గ్యాస్ లీక్ కావడంతో ఒకరు మరణించారు, ఐదుగురు గాయపడ్డారు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్?లో ఎస్సెన్షియా ఫార్మా కంపెనీలో భారీ పేలుడు సంభవించిన ఘటనలో 17 మంది మృతి చెందారు. ఇలా ప్రతి ఏడాది ఏదో ఒక ప్రమాద ఘటన జరగడం కార్మికుల మృతి చెందడం జరుగుతూనే ఉంది. తాజాగా అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

### పరవాడ ఫార్మా హబ్ లో ప్రమాదం..

అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ప్రమాదం జరిగింది. ఎస్ ఎస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో గ్యాస్ లీకై ఇద్దరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు గ్యాస్ లీక్ వలన అపస్మారక జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు గతంలో కూడా ప్రమాదం జరిగిందని భద్రతా ప్రమాణాలు వైఫల్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని గని శెట్టి అన్నారు. పరిమి చంద్రశేఖర్ (సేఫ్టీ మేనేజర్, తెలంగాణ), సరగడం కుమార్ (సేఫ్టీ ఆఫీసర్, మునగపాక, అనకాపల్లి) వీరిద్దరూ ఈ ప్రమాదంలో మృతి చెందగా, బైదూ భైసాల్ అనే హెల్పర్ (బోడెన్, ఒడిశా) అనే ఉద్యోగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చనిపోయిన ఇద్దరు మృతదేహాలను దేహాలను కేజీ మార్చురీకి తరలించారు. మృతుల కుటుంబాల కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు

### వరుస ప్రమాదాలు..

పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ప్రమాదాలకు అడ్డుకట్ట పడలేదు. గతంలో సాయినార్ ఫార్మా కంపెనీలో హైడ్రోజన్ సల్ఫైడ్ లీకై ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అలాగే విశాఖ సాల్వెంట్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో చుట్టుపక్కల గ్రామాలపైకి భారీగా పొగ చొచ్చుకురావటంతో జనం నానా ఇబ్బందీ పడ్డారు. ఫార్మాసిటీ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మంటలు చెలరేగడం గమనార్హం. 15 ఏళ్ల క్రితం 2400 ఎకరాల్లో ఏర్పడిన ఫార్మాసిటీలో 85 సంస్థలున్నాయి. సుమారు 32 వేలమంది ఉద్యోగులున్నారు. ఇక్కడ ఔషధ ఉత్పత్తుల తయారీలో రియాక్టర్లే కీలకం. వీటి సామర్థ్యం 1 కిలో లీటర్ల నుంచి 12 కిలో లీటర్ల వరకు ఉంటుంది.మండే గుణం గల రసాయన పరిశ్రమల్లో భద్రత అనేది అత్యంత కీలకం. కానీ.. కొన్ని పరిశ్రమల్లో ఏమాత్రం పట్టించుకోవటం లేదు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా.. ప్రభుత్వ విభాగాల తనిఖీలు నామమాత్రంగానే ఉంటున్నాయి. తరచూ విషవాయువులు లీకవడం, అగ్నిప్రమాదాలు సంభవించడంతో కార్మికులు, ఉద్యోగుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని కార్మిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### భద్రత చర్యలు శూన్యం..

రియాక్టర్ల వద్ద షిఫ్ట్ ఇన్‌ఛార్జి పర్యవేక్షణలో కెమెస్టులు, హెల్పర్లు ఉంటారు. వీరికి పూర్తిస్థాయి భద్రత పరికరాలు అందించాలి. వారిలో నైపుణ్యం ఉండాలి. ప్రమాదకరమైన రసాయనాలు కలిపేటప్పుడు శరీరం మొత్తాన్ని కప్పి ఉంచేలా ఆక్సిజన్‌తో కూడిన సూట్ అందించాలి. మాస్కులు, బూట్లు, గ్లౌజులు, శిరస్త్రాణాలు, కళ్లకు రక్షణ పరికరాలు, సేఫ్టీ బెల్ట్ తదితరాలను అందించాలి. సాంకేతిక కారణాల వల్లనో, మానవ తప్పిదం వల్లనో విష వాయువులు లీకైనా, అగ్నిప్రమాదాలు సంభవించినా సరైన భద్రత ఉంటే కనీసం కార్మికుల ప్రాణాలను దక్కించుకునే అవకాశం ఉంటుంది. సూట్‌ల ఖరీదు ఎక్కువ కావటంతో చాలావరకు సంస్థలు వాటిని సమకూర్చడం లేదు. కొన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వటం లేదు.ప్రమాదాలు సంభవించినప్పుడు కమిటీలు వేయడం, దర్యాప్తు చేయించడం, సేఫ్టీ ఆడిట్ కమిటీలతో తనిఖీలు చేయించడం చేస్తున్నా.. ఫలితం కనిపించడం లేదు. విషవాయువులు లీకైనా, ప్రమాదాలు సంభవించినా ప్రాణాలరచేతపట్టుకుని బతకాల్సి వస్తోందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

### నిపుణుల పర్యవేక్షణ ఎక్కడ ?..

రసాయనాలకు చెందిన ముడి పదార్థాలను సమపాళ్లల్లో రియాక్టర్లలోకి సరిపడా ఉష్ణోగ్రతలో పంపుతుంటారు. ప్రమాదకరమైన రసాయనాలను కలిపే సమయంలో విషవాయువులు బయటికి వెలువడకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉండాలి. నిపుణుల పర్యవేక్షణ తప్పనిసరి.ఈ విషయంలో సాంకేతిక పద్ధతులు పాటించకపోయినా... పద్ధతి ప్రకారం చేయకపోయినా, ఏ చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా భారీ మూల్యం చెల్లించక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పరవాడలోని రాంకీ ఫార్మాసిటీలో గతంలో రియాక్టర్ల నుంచి విషవాయువులు వెలువడి, ఇతర ప్రమాదాల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.సాయినార్ ఫార్మాసంస్థలో ఇద్దరు మృతి, నలుగురికి అస్వస్థతస్మైలెక్స్ ఫార్మాలో ఇద్దరువిజయశ్రీఫార్మాలో ఒకరు మృతి, పదిమందికి అస్వస్థత..అల్కలి మెటల్‌ఫార్మా సంస్థలోని రెండో అంతస్తులో సెంట్రింగ్ పనులు చేస్తూ కిందపడి ఒకరుఏక్టిస్ జనరిక్స్ ఫార్మా కంపెనీలో 3వ అంతస్తులో పెయింటింగ్ చేస్తూ కిందపడి ఒకరు మృతి చెందారు.

### ఇదే ప్రమాదాలకు కారణమా ?..

పరవాడ జేఎన్ ఫార్మాసిటీలో 90 వరకు కంపెనీలు ఉండగా, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ పరిధిలో 208 పరిశ్రమలు ఉన్నాయి. అందులో 130 వరకు రెడ్ కేటగిరీకి చెందిన ప్రమాదకర పరిశ్రమలు. అయితే ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో రియాక్టర్ల వద్ద ఉష్ణోగ్రతలు, ప్రెషర్ గేజ్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తప్పనిసరిగా చూసుకోవాలి. ఒత్తిడి ఎక్కువైనప్పుడు సెన్సర్ల ద్వారా అలారం మోగే వ్యవస్థ కచ్చితంగా ఉండాలి.రియాక్టర్‌పై రప్చర్ డిస్క్ ఉంటుంది. ప్రెషర్ ఎక్కువైనప్పుడు ఆ డిస్క్ ఊడిపోయి,ఆవిరి బయటకు తన్ని ప్రాణనష్టం తప్పుతుంది.ఇంత కీలకమైనచోట నిపుణులకు బాధ్యతలు అప్పగించాలి. అయితే ఇతర రాష్ట్రాల నుంచి కొత్తగా వచ్చినవారికి విధులు కేటాయిస్తున్నారని, ఇదే ప్రమాదాలకు కారణమవుతోందని నిపుణులు చెబుతున్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం



ఫార్మాసిటీలలో జరుగుతున్న ప్రమాదాలు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి తమ స్వప్రయోజనాల కోసం పెద్ద పేట వేస్తున్నారని ఆరోపించారు.గత వైసిపి పాలనలో ప్రమాదాలు జరిగితే గగ్గోలు పెట్టిన టిడిపి, జనసేన పార్టీలు ఇప్పుడు జరిగిన ప్రమాదానికి ఎటువంటి సమాధానం చెబుతాయని అన్నారు.ప్రతి చోట ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

-గుడివాడ అమర్‌నాథ్

### విచారణ చేపడతాం



జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో జరి గిన ప్రమాదంపై విచా రణ జరిపి తగిన చర్య లు తీసుకుంటామని హోంమంత్రి వంగల పూడి అనిత చెప్పారు. బాధితులను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుం టుందని తెలిపారు. కంపెనీలు కూడా ఇటువంటి ప్రమాదాలు పునరా వృతం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఎస్ ఫార్మా కంపెనీలో విష వాయువులు లీక్ పై హోంమంత్రి ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఇద్దరు కార్మికులుమృతి చెందడం పట్ల హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విషవాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

-హోంమంత్రి అనిత

## వేతనాలు పెంచాలని జీవీఎంసీ ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు మేయర్‌కు వినతి



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్ న్యూస్:** వేతనాలు పెంచాలని జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అవుట్సోర్సింగ్ డ్రైవర్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్ లో అందించారు. జీవీఎంసీలో ఎన్నో సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగం మరియు ఇతర ఉన్నతాధికారుల వద్ద ఉదయం నుండి రాత్రి వరకు విధులు సక్రమంగా నిర్వహిస్తూ, ఏ అధికారికి ఎటువంటి ఆటంకం కలగకుండా పనిచేస్తున్న మాకు ఎటువంటి గుర్తింపు లేదని, జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ డ్రైవర్లు, వర్కర్లకు వేతనాలు పెరిగాయని, వారి వేతనాలతో పాటు ఇంజనీరింగు విభాగం అవుట్ సోర్సింగ్ డ్రైవర్లులకు విధులు నిర్వహిస్తున్న మాకు కూడా సమాన వేతనం రూ.24,500 పెంచేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం డ్రైవర్లు వినతి పత్రంలో పేర్కొని మేయరుకు అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఔట్సోర్సింగ్ లోని ఇంజనీరింగ్ విభాగం డ్రైవర్లు గా విధులు నిర్వహిస్తున్న వారి విన్నపాన్ని పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చర్యలు చేపడతానని మేయర్ వారికి తెలిపారు.

# పార్వతీపురం / మన్యం జిల్లా




## మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం పంపిణీ



**పార్వతీపురం, జూన్ 12, మేజర్ న్యూస్ :** పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన,బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత పేర్కొన్నారు. అందులో భాగంగా జిల్లాలోని 1,504 పాఠశాలలకు 5,184 ( 25 కేజీలు ) బస్తాలను, 150 వసతి గృహాలకు 13,456 బస్తాల ఫోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం స్థానిక డివిఎంఎం స్కూల్లో ట్రేసబిలిటీతో ఫైన్ క్వాలిటీ ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ కార్యక్రమం పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డీఆర్ఓ ముఖ్యఅతిధిగా పాల్గొని జిల్లా విద్యా శాఖాధికారితో కలిసి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫోర్టిఫైడ్ సన్న బియ్యం బస్తాపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులకు చూపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి బస్తాపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, దాన్ని స్కాన్ చేయగానే బియ్యం ఏ సీజనులో పండింది, పండించిన రైతు, చేరుకున్న రైతు సేవా కేంద్రం, బియ్యం రకం, ఏ రైసు మిల్లులో మరపట్టబడింది, చేరుకున్న స్టోరేజీ గోదాము, రైస్ వచ్చిన ప్రాంతం, ధ్రువీకరించిన సాంకేతిక సిబ్బంది, ప్యాకింగ్ ఏజెన్సీ పేరు తదితర వివరాలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ విధంగా పంపిణీ చేయడం వలన ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా సరుకు పంపిణి అవుతుందని ఆమె తెలిపారు. జిల్లాకు పాలకొండలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ నుంచి బియ్యం ప్యాకింగ్ అయి వచ్చినట్లు చెప్పారు. నేటి నుంచి ఈ సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులు తప్పనిసరిగా ఈ పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఐ. రాజేశ్వరి, జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వారణాసి శ్రీధరరావు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక చట్టాలపై అవగాహన




**పాలకొండ, జూన్ 12, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏడాది బాలకార్మిక వ్యతిరేక మాసంగా జూన్ నెలలో నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం పట్టణం లో పెదకాపు వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జన చేతన సంస్థ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం లో ప్రో చైల్డ్ గ్రూప్ - క్రాఫ్ వారు రూపొందించిన "బాలలు పనిచేసే వాతావరణాన్ని కాదు - చదువుకునే వాతావరణాన్ని సృష్టిద్దాం" గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి బగాది శశి భూషణ చౌదరి మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలహక్కులు వివరిస్తూ, 1986, 2016 బాలకార్మిక చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వీటిపై పనిచేసే శాఖలు, వ్యవస్థలు చట్టాలను అమలు చేసే తీరుతెన్నుల లోపం కారణంగా బాల కార్మికులు వివిధ రూపాల్లో పెరిగారని, వారి కోసం ప్రభుత్వం ఆపరేషన్ ముష్కన్ లాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, వివిధ పథకాల ద్వారా వారిని ఆదుకునేందుకు కృషి చేస్తుందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనా క్రమంలో ప్రభుత్వాలు చేపడుతున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. లేదంటే చట్టం ద్వారా జరిమానా, జైలు శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జూన్ నెలాఖరు వరకూ గ్రామాలలో, పాఠశాలలో చైతన్య పరుస్తూ ర్యాలీ, పోస్టర్లు అతికించుట మొదలైన కార్యక్రమాలు చేస్తున్నట్లు చౌదరి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ సోమేశ్వర రావు మాట్లాడుతూ బాలల్లో మంచి ఎదుగుదలకు జీవించే - పాల్గొనే - అభివృద్ధి - రక్షణ హక్కులు ప్రధాన భూమిక పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చేతన కోఆర్డినేటర్ ఎం.సరస్వతి, ఉపాధ్యాయులు విద్యుల్లత, పద్మావతి,లక్ష్మి, శ్రీనివాసరావు, మల్లేశ్వర రావు, పుష్పనాథం తో పాటు పాఠశాల పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఓగా విజయ గౌరీ



గుమ్మలక్ష్మీపురం, జూన్ 12 (మేజర్ న్యూస్): గుమ్మ లక్ష్మీపురం మండలం, భద్రగిరి స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓగా కే. విజయ గౌరీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కురు పాం సిడిపిఓగా విధులు నిర్వహించే భద్రగిరి సి డి పి ఓ గా బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ రెండు మార్లు సూపర్వైజర్ గాను, ఒకసారి సిడిపిఓ గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఇరువురు సూపర్వైజర్లు (నిర్మల, గౌరీ) కూడా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ గౌరి మాట్లాడుతూ, తనకు భద్రగిరితో అవినాబావ సంబంధం ఉందని, గతంలో పలుమార్లు ఇక్కడ విధులు నిర్వహించానని అన్నారు. ఈ మేరకు భద్రగిరి ప్రాజెక్టును అన్ని విధాలుగా అభివృద్ధి లోకి తీసుకు వెళ్తానని అన్నారు.

## అంగన్వాడీ చదువు సమగ్రాభివృద్ధికి నెలవు



**గరుగుబిల్లి, జూన్ 12, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల్లో చదువు అభివృద్ధికి నెలవు అని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సూపర్వైజర్ రౌతు లక్ష్మి అన్నారు. మండల కేంద్రం లో గురువారం అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు ర్యాలీ నిర్వ హించడంతో పాటు మానవహారం కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని తెలియ జేశారు. అనంతరం జరిగిన సమా వేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ అంగ న్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భి ణీలు, బాలింతలతో పాటు పిల్లలకు పౌష్టికాహారమును అంద జేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈమేరకు తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల లో చేర్పించాలని కోరారు. ఈకార్య క్రమంలో అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, అంగన్వాడీ సిబ్బంది జాగాన రజని, సీమల గౌరీశ్వరి,సీమల సుధారాణి, తది తరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటుకు లక్ష్యాలు




- లక్ష్యాలను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్న వెలుగు అధికారులు
- వెలుగు ఆధ్వర్యంలో లక్ష్యాలు మేరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- వెలుగు ఏపీఎం అప్పలనాయుడు,సిసి తిరుపతిరావులు

**గరుగుబిల్లి ,జూన్ 11, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన ప్రధానమంత్రి సూర్య ఘర్ (సౌరవిద్యుత్తు) యూనిట్లు ఏర్పాటుకు సంబంధించి మండల స్థాయి అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు.ఈమేరకు జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామా లలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటుకు సంబంధించి లక్ష్యాలను అధిగమించాలని పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మండల స్థాయి అధికారుల కు దిశ నిర్దేశం చేశారు.ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం పట్ల గ్రామ పంచా యతీల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు.అదే విధంగా గ్రామాల్లో సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటు నిమిత్తం ప్రజలు ముందుకు వచ్చేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందని జిల్లా అధికారులు తెలియజేశారు. ప్రతిరోజు ప్రగతి ఉండాలని ఇందుకు సంబంధించి మండల స్థాయిలో శిబిరాలను నిర్వహించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సి ఉంది.మండల స్థాయి లో ఏర్పాటు చేసిన శిబిరాలు వద్ద డెమో చేసి చూపించడం తోపాటు, సూర్యఘర్ యూనిట్లు మంజూరుకు సంబంధించి అక్కడే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు బ్యాంకు రుణాలు మంజూరు అయ్యే లా మండల స్థాయి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని జిల్లా అధికారులు సూచించారు.మండలానికి సంబంధించి మండల వెలుగు ఏపిఎం పెది రెడ్ల అప్పలనాయుడుతో పాటు, గరుగు బిల్లి క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు తదితరులు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సూర్య ఘర్ యూనిట్లు మంజూరు ఏర్పాటు కు సంబంధించి రిజిస్ట్రేషన్ లు ప్రక్రియ చేపడుతున్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీల పరిధి లో వెలుగు వివోలు ఆధ్వర్యంలో సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఇప్ప టికే తెలియజేయడం జరిగిందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు. మండల వెలుగు పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన వివోఏలకు సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు సల హాలను అందజేయడం జరిగిందన్నా రు. ఏది ఏమైనప్పటికీ ఉన్నతా ధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని గరుగుబిల్లి క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతి రావు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల ప్రలోభాలకు గురికావద్దు: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూన్ 12, మేజర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్లు పెట్టే ప్రలోభాలకు గురికావద్దని, వారు చేసే వివిధ మోసాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అపరిచితుల నుంచి వచ్చే మొబైల్ నంబర్లకు బదులివ్వవద్దని, డిజిటల్ అరెస్టులు లాంటివి లేవని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డిజిటల్ అరెస్ట్ అని ఎవరైనా చెప్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. మొబైల్ లో ఎలాంటి బెట్టింగ్ యాప్ లను డౌన్లోడు చేసుకోవద్దని, వాటిని సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ద్వారా ఇతరులకు షేర్ చేయొద్దని తెలిపారు. అలా చేసి ఇబ్బందులు, లేని సమస్యలను కొని తెచ్చుకోవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బెట్టింగు యాప్ లు ఉపయోగించినా, ఇతరులకు ప్రమోట్ చేసినా చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. మీకు లాటరీ తగిలింది గెలిచారు....మీకు పాస్వర్డ్ వస్తుంది...లేదా మీ మొబైల్ కు వచ్చే పిన్ నెంబరు చెప్పండిలి అంటూ సైబర్ నేరగాళ్లు మిమ్మల్ని మోసం చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతాల వివరాలు, ఓటీపీ వివరాలు ఎవరికి తెలియజేయవద్దని సూచించారు. స్క్రాచ్ చేయండి.. రివార్డు పొందండి అని వచ్చే సందేశాలను క్లిక్ చేసి ఓపెన్ చేయవద్దని, ఏపీకే పేరు మీద డాక్యుమెంటు వస్తుందని, దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని కలెక్టర్ వివరించారు.పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని సోషల్ మీడియాలో ప్రలోభపెట్టే యాప్ ల జోలికి వెళ్లొద్దని అన్నారు. ఏ అనుమానం వచ్చినా వెంటనే లిసైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## రామతీర్థంలో భారీ యోగా ప్రదర్శన



**నెల్లిమర్ల, జూన్ 12, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలోని సీతారామస్వామి ఆలయ సమీపంలో భారీ యోగా ప్రదర్శన నిర్వహించారు. యోగా విశిష్టతను ప్రజలకు తెలియజెప్పే ఉద్దేశంతో పర్యాటక ప్రదేశాలు, పుణ్య క్షేత్రాల వద్ద మెగా యోగా ప్రదర్శనలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా రామతీర్థంలో గురువారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుజల్లులు కురుస్తున్నప్పటికీ వందలాదిమంది చెక్కుచెదరని దీక్షతో యోగాసనాలు వేసి, తమ నిబద్ధతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయుష్ అధికారి డాక్టర్ ఆనందరావు మాట్లాడుతూ, సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ యోగాభ్యాసన చేయాలని కోరారు. మానసిక, శారీరక ఆరోగ్య సాధనకు యోగా దివ్య ఔషదమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి దైనందిన జీవితంగా యోగా భాగం చేసుకోవాలని సూచించారు. యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, జిల్లా వ్యవసాయశాఖాధికారి విటి రామారావు, డిఎస్‌డిఓ వెంకటేశ్వర్రావు, గృహనిర్మాణ శాఖాధికారి మురళీమోహన్, జిల్లా టూరిజం అధికారి కుమారస్వామి, ఆయుష్ అధికారి డాక్టర్ ఆనందరావు, ఆలయ ఈఓ వై.శ్రీనివాసరావు, తాహసీల్దార్ సుదర్శనరావు, ఎంపిడిఓ కృష్ణంరాజు, మున్సిపల్ కమిషనర్ తారకనాథ్, పలువురు ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ,ఐసిడిఎస్, డిఆర్‌డిఏ, ఆయుష్ తదితర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాటు



**పూసపాటిరేగ, జూన్ 12, మేజర్ న్యూస్:** షిరిడి సాయి ఆలయంలో నిర్వహించబోయే గురు పౌర్ణమి ఉత్సవాలను భక్తులు ఆనందంతో తిలకించే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు సాయి ఆధ్యాత్మిక గురువు బొడ్డు విజయరామయ్య స్పష్టం చేశారు. మండలంలోని కందివలస సమీపంలో ఉన్న శిరిడి సాయి ఆలయ సన్నిధిలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి విజయరామయ్య మాట్లాడుతూ గత ఏడాది షిరిడి సాయి ఆలయానికి 30 వేల మంది రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు సాయి సన్నిధికి చేరుకొని సాయి స్థూపం లో సాయి కోర్టు పుస్తకాలను నిక్షిప్తం చేసిన విషయాన్ని విజయ రామయ్య గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా జులై 10న జరగబోయే గురు పౌర్ణమి ఉత్సవాలకు 40 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. గురు పౌర్ణమి ఉత్సవాలను పురస్కరించుకొని ఇప్పటినుంచే ఆలయ పరిసర ప్రాంతాల్లో యోగా వంటి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని సాయి సేవకులు, రిత్వికులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు విజయరామయ్య తెలిపారు. గురు పౌర్ణమి కి వారం రోజులు ముందుగా ప్రత్యేక హెూమాల కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని, అలాగే గురుపౌర్ణమి ముందు రోజు ఐదు కోట్ల విలువైన సాయి కోటి పుస్తకాలకు ఊరేగింపు కార్యక్రమం తో పాటు అఖండ సాయి కీర్తనలు నిర్గురామంగా 12 గంటల పాటు సాయి భక్తులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. గురు పౌర్ణమి పర్వదినాన మహిమాన్విత సాయిబాబా దర్శనాలతోపాటు సాయి సత్య వ్రతాలు, ఐదు కోట్ల సాయి నామ పుస్తకాలను నిలువెత్తు స్థూపం లో భక్తులచే నిక్షిప్తం చేయడం జరుగుతుందని విజయరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు.




## ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం హామీలు అమలు



**బాడంగి, జూన్ 12, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం హామీల అమలులో దూసుకెళ్తుంది అని కేవలం ఒక్క సంవత్సరంలోనే 142 హామీలను కార్యరూపంలోకి తీసుకువచ్చింది అని టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు అన్నారు గురువారం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా రవిబాబు ఆద్వర్యంలో బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేసి మండల పసుపు దండు అంతా కలసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు , తల్లికి వందనం, పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు, చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , పోలీస్ శాఖలో 6100 ఉద్యోగ నియామకాలు, మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక, మత్స్యకారులకు రూ. 20వేల ఆర్థిక సహాయం, స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఇక ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు టీడీపీ అమలు చేస్తున్న హామీలపై సంతృప్తిగా ఉన్నారని, కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అన్నీ అభివృద్ధి దిశలో ప్రయాణిస్తున్నాయని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు హామీలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రైతుల జట్టు ఎఫ్.పి.ఓ ఎల్ ఈశ్వరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం, వైస్ ఎంపీపీ భాస్కరరావు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, బాడంగి ఎంపీటీసీ, సర్పంచులు, దేవరపల్లి శ్రీనివాసరావు, కండి రమేష్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య




**పూసపాటిరేగ, జూన్ 12, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో పాటు మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు దశానిర్దేశం చేయడం ఆకట్టుకుంది. మండలంలోని రెల్లివలస జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు నేతృత్వంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ రెల్లివలస వీధుల్లో అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. జక్కి ఉన్నత పాఠశాలలో తాజాగా విడుదలైన పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు రావడంతో పాటు అధిక శాతం మంది ఉత్తీర్ణులైన విషయాన్ని ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన చేసే ప్రయత్నం చేశారు. పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజన పథకం వంటి వాటిపై ప్రచారాన్ని నిర్వహించారు డిజిటల్ తరగతుల తో పాటు నాణ్యమైన సాంకేతిక విద్యను కూడా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బలివాడ శంకర్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనానికి శ్రీకారం



**బాడంగి, జూన్ 12, మేజర్ న్యూస్:** విద్యార్థుల ఆరోగ్యం మరియు పోషణకు ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా బాడంగి జెడ్పీ హై స్కూల్ విద్యార్థులకు గురువారం నుండి సన్నబియ్యంతో నాణ్య మైన భోజనం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీటీసీ దేవరపల్లి శ్రీని వాసరావు, స్థానిక సర్పంచ్ కండి రమేష్ , ప్రారంభించారు. ప్రారంభ కార్యక్ర మంలో వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచికరంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. “సన్నబియ్యంతో భోజనం రుచికరంగా ఉండటంతోపాటు, ఆరోగ్యానికి మేలుగా ఉంది. దీనివల్ల మరింత ఉత్సాహంగా పాఠశాలకు హాజరవుతాం” అని విద్యార్థులు తెలిపారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రధానోపాధ్యాయుడు దత్తి సత్యనారాయణ, పిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## ముగడ అంగన్వాడీ కేంద్రంలో సమూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**బాడంగి, జూన్ 12, మేజర్ న్యూస్:** మండలంలోని ముగడ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో “అంగన్వాడీ పిలుస్తుంది” కార్యక్రమంలోభాగంగా గురువారం సమూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ ఎస్ కె గౌరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. చిన్నారులకు విద్యారంభోత్సవంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా వచ్చిన హెడ్‌మాస్టర్ ఈదిబిల్లి గణపతి మాస్టారు, ఇతర బోధకులు హాజరై విద్యారంభం పట్ల చిన్నారుల్లో ఆసక్తిని కలిగించారు. చిన్నారులు చక్కగా పుస్తకాలు పఠిస్తూ, మొదటి అక్షరాలు నేర్చుకుంటూ పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం




**నెల్లిమర్ల, జూన్ 12, మేజర్ న్యూస్:** సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చైర్ పర్సన్ బంగారు సరోజిని తెలిపారు. నెల్లిమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం లాంచింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఇఓ జ్ఞాన శంకర్, కమిషనర్ తారక్ నాథ్, టిడిపి జిల్లా నాయకులు లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్ ముడిమంచి లక్ష్మణరావు హాజరయ్యారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని మాట్లాడుతూ విద్యార్థులకు ఒక వైపు మెరుగైన బోధన మరోవైపు నాణ్యమైన భోజనం అందించడానికి సన్న బియ్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. లెంక అప్పలనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలలకు రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని పంపించే వారని చెప్పారు. ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని కూటమి ప్రభుత్వం పోషక విలువలతో కూడిన ఆహారం అందించడానికి సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం సిహెచ్ ఆనంద్ మూర్తి పాల్గొన్నారు.




## బాలలను పనిలో చేర్చుకుంటే చట్టపరమైన చర్యలు

### బాలల సంరక్షణ అధికారి కె.వి. రమణ



**శ్రీకాకుళం ,జూన్ 12, మేజర్‌న్యూస్:** బాలలను కార్మికులుగా పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని బాలల సంరక్షణ అధికారి కె. వి. రమణ వెల్లడించారు. స్థానిక నెహ్రూ యువజన కార్యాలయం వద్ద జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ , బ్రెడ్స్ సంస్థ, జిల్లా కార్మిక శాఖ , ఏ హెచ్ టి యు, ఐ సి పి ఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం నుండి డే నైట్ జంక్షన్ వరకు బాల కార్మికుల నియంత్రణపై అవగాహన ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యాక్సిస్టు జస్టిస్ ప్రోగ్రాం మేనేజర్ మజ్జి. సింహాచలం మాట్లాడుతూ బాలలను కార్మికులుగా పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని, అలాగే ఎక్కడైనా అటువంటి పిల్లల్ని గుర్తించినట్లయితే 10 9 8 లేదా 112 కు కాల్ చేసి తెలియజేయవలసిందిగా కోరారు. జిల్లా యాక్సిస్టు జస్టిస్ ప్రోగ్రాం మేనేజర్ మజ్జి. సింహాచలం మాట్లాడుతూ మన దేశాన్ని బాల కార్మిక రహిత దేశంగా తీర్చిదిద్దాలని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకులు భువన్ రిబ్బు ముఖ్య ఉద్దేశమని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనుబంధ సంస్థ బ్రెడ్స్ జిల్లాని బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వివిధ ప్రభుత్వ ప్రభుత్వ ఇతర సంస్థలు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 సంవత్సరాలులో పిల్లలను పనిలో చేర్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ బగాది రాములమ్మ, ఐసిపిఎస్ నుండి గీత, శ్రీనివాసు, మీనాక్షి, మాధవి, శంకర్, నెహ్రూ యువ కేంద్రం వెంకట ఉజ్వల్ మరియు బెడ్ సంస్థ వివిధ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తల సంబరాలు



**కోటబొమ్మాళి, మే 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు గురువారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో టిడిపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు ప్రసాద్, మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్‌ల ఆద్వర్యంలో ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు. సుపరిపాలనతో అనేక సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అనేక ప్రాంతాలు అభివృద్ధి చేయటం జరిగిందని కొనియాడారు. నేడు తల్లికి వందనం పథకం ప్రారంభం కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేసి త్వరలోనే సూపర్ సిక్స్ లో భాగంగా మిగిలిన పథకాలని అమలు పరుస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కర్రి.అప్పారావు, మాజీ జెడ్పిటిసి నంబాల. శ్రీనివాసరావు, ఎంపీటీసీ పట్ట సింహాచలం, పూజారి శైలజ, నాగయ్య రెడ్డి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మండల ముఖ్య నాయకులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

## ఇస్కాన్ హరే కృష్ణ ఆశ్రమం దగ్ధం చేసిన దుండగులు





**కొత్తూరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం కిట్టాలు పాడు పంచాయితీ లో మారుమూల ప్రాంతంలో గల కూర్మ గ్రామం లో హిందూ వైదిక , ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ ఆశ్రమాన్ని బుధ వారం రాత్రి దుండగులు నిప్పు పెట్టి దగ్ధం చేశారు. కలపతో నిర్మించిన ఆశ్రమంలో పూజా మందిరం , వంటశాల, భోజనశాల, దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు విశ్రాంత మైన గదులు అగ్నికి అహుతయ్యాయి. భోజనశాల లో నిత్యావసర వస్తువులు, బట్టలు ,భగవద్గీత, రామాయణం వంటి విలువైన పుస్తకాలు , సామాన్లు దగ్ధ మయ్యాయి. సుమారు యాభై నుండి డబ్బయ్ లక్షల రూపాయలు ఆస్తి నష్టం ఉంటుందని అంచనా. సమాచారం తెలుసు కొన్న వెంటనే భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు ,విశ్వహిందూ పరిషత్ ,భజరంగ్ నేతలు కూర్మ గ్రామం వెళ్లి అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సంఘటన హిందూ మతం పై దాడే నని , బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల యలమంచిలి, కొత్తూరు, కళింగపట్నంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకొన్నాయని, మళ్ళీ పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిరి పురం డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతం లో రెండు వందల సం వత్సరాల జీవన విధానాన్ని అవలంభిస్తున్నారని ఆయన అన్నారు. కావాలనే దురుద్దేశం తో దుండగులు నిప్పు పెట్టారని అన్నారు. పోలీస్ యంత్రాంగం దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను పట్టుకొని, ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కొత్త పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలి

### పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, జూన్ 12, మేజర్‌న్యూస్:** కొత్త పైప్ లైన్ పనులకు సంబంధించి సర్వే ను వేగవంతం చేయాలని మున్సిపల్ ఇంజనీర్లకు పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు ఆదేశించారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మున్సిపల్ ఇంజనీర్లు,ఎమినిటీ కార్యదర్శులు, మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది తో కమిషనర్ రామారావు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ పురపాలక సంఘానికి 8 ఎం.ఎల్.డి. త్రాగునీరు, ఉద్దానం పైపులైన్ ద్వారా వస్తున్నందున సదరు నీటిని పలాస,కాశీబుగ్గ జంట పట్టణాలలో గల అన్ని వీధులకు,ప్రతి ఇంటికి అందించే ఏర్పాటు చేయుటకు గాను ప్రతి వీధిని, ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు.

ఈ సర్వేలో పలాస,కాశీబుగ్గ జంట పట్టణాలలో మొత్తం కొత్తగా ఎంత మేర పైప్ లైన్లు వేయవలసి ఉన్నది, కొత్తగా ఎన్ని ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అవసరం ఉన్న విషయమై చేస్తున్న సర్వేను వేగవంతం చేసి రిపోర్టును ఈ కార్యాలయంలో అందించ వలసిందిగా ఆదేశించారు. కొత్తగా వేయవలసిన పైపులైన్లు ప్రతి సచివాల యం పరిధిలో విడివిడిగా ఏ సచివాలయమునకు ఆ సచివాలయం వారీగా ఎంత మేర కొత్త పైపులైన్లు వేయవలసి ఉన్నదీ తెలపాల్సిందిగా కోరారు. కొత్తగా వేయవలసిన పైపులైన్ల విషయమై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, సూపరింటెండింగ్ ఇంజనీర్,పబ్లిక్ హెల్త్, విశాఖపట్నం వారు కూడా ఆరా తీసినట్లు కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్లు కిరణ్ కుమార్, మహేష్, అలేఖ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపక్ష ప్రభుత్వం “కూటమి ప్రభుత్వం“

## తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్



**శ్రీకాకుళం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ప్రజాపక్ష ప్రభుత్వం “కూటమి ప్రభుత్వమని” ప్రజాపక్ష నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు అని, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు. స్వాతిశంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీలో గల టీడీపీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గొండు. స్వాతిశంకర్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సుకోరి, బడుగు వర్గాలకు అందగానిలుస్తూ, అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టి ఏడాది పూర్తిచేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, కేంద్ర సహకారంతో రానున్న నాలుగేళ్లలో అభివృద్దె లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గడిచిన ఎన్నికలే అభివృద్ధికి నిదర్శనమని, భారీ మెజార్టీతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 2024 జూన్ 12న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. ఈ ఏడాదిలో కూటమి సర్కారు పాలన ఎలా సాగింధో ప్రజలు ప్రత్యక్షముగా చూసారని, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోందన్నారు. పింఛన్ పెంచారని, డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సంచలనాత్మక ఎమ్మెల్యే గొండు శంకర్ నేతృత్వలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చూస్తారని, కార్యకర్తలే టీడీపీ బలమని, ప్రతీ ఒక్క కార్యకర్తతో పాటు, జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రతీ సమస్యకు పరిస్కారమందిస్తామన్నారు. అనంతరం యువ నాయకులు మెండ దాసు నాయుడు ప్రసంగించి, సంబరాలలో భాగముగా విజయోత్సవ తీపిజ్ఞాపకాలను కార్యకర్తలతో పంచుకుంటూ, మిఠాయిలను అందించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు మాదారపు వెంకటేష్, పాండ్రంగి. శంకర్, పిఎంజె బాబు, ఇతర నాయకులు, మహిళా నాయకులు, డివిజన్ ఇంచార్జిలు, గార, కళింగపట్నం, పెద్దపాడు, ఇతర మండలాల కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సంబరాల్లో 35వ వార్డు టిడిపి శ్రేణులు



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** కూటం ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన సంబరాల్లో 35 వ వార్డు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వార్డు నుంచి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్ ను సాలువతో సత్కరించారు. అలాగే కేక్ ను నేతలు నాయకులు తినిపించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, వార్డు అధ్యక్షులు బుచ్చారామిరెడ్డి, బుచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. కేక్ ని కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీతంరాజు సుధాకర్ హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండిటికీ పెద్దపీట వేస్తూ పాలను సాగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించారన్నారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితిని చెక్కదిద్ది అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఏడాది పాలనలో అనేక పరిశ్రమలు తరలివచ్చాయన్నారు. అలాగే సూపర్ సిక్స్ అమలు దిశగా ప్రభుత్వం వడి వడి అడుగులు వేస్తుందని సీతం రాజు సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గోడి విజయలక్ష్మి, విల్లూరి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గోడి నరసింహచారి, బుచ్చారామిరెడ్డి, తిత్తి సాయి బలరాం, మైలపల్లి శ్రీనివాసరావు, మజ్జి త్రినాధరావు, పెదపూడి బ్రహ్మాజీ, కుప్పిలి మని భూషణ్, కర్రి విశ్వనాథ్, తాళబత్తులు మూర్తి, బెహరా వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్..

**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ పారిశ్రామీకంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రమాధాలు ఎక్కువయ్యాయి.ఏసేన్షియా ఫార్మా కంపెనీ సహా మిగతా ప్రమాధాల్లో చాలా మంది మరణించారు. కంపెనీలు భద్రతా ప్రమానాలు పాటిస్తున్నాయా లేదా ప్రభుత్వం గమనించాలి. మృతుల కుటుంబాల నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు.. ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి. ప్రమాధకర విష వాయువులు ఉండే కంపెనీలలో జాగ్రత్తలు తీసుకుంటున్నారో లేదో ప్రభుత్వం చూడాలి. మృతుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వం అండగా ఉండాలి. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటాం. న్యాయం జరిగే వరకూ తోడుగా ఉంటాం. ఇలాంటి ప్రమాధాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. సంవత్సరంలో ఇన్ని ప్రమాధాలు ఎప్పుడూ జరగలేదు. గతంలో జరిగిన ప్రమాదంలో ఎలా నష్ట పరిహారం ఇచ్చారో అలాగే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం..

## కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు



**ఆరిలోవ, జూన్ 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులతో 10 వ వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, వార్డు కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం ఆయన సందర్భంగా వార్డు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి 10 వ వార్డు ప్రెసిడెంట్ గాడు అప్పలనాయుడు, బిజెపి ప్రెసిడెంట్, దొంతల రమణ, జనసేన ప్రెసిడెంట్ బండి రాజా రమేష్, క్లస్ట ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జ సిహెచ్. శ్రీనివాస్, బూత్ కన్వీనర్, వేమల వెంకట్రావు, బుగత తాత రావు,దొంగ నరేష్ కుమార్, సిహెచ్. గోపి , గుత్తుల సత్యనారాయణ , ధనలక్ష్మి , సంతోష్ కుమార్, ఖాదర్ భాషా, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## విమ్స్ వైద్యుల జీతాలు పెంచాలి

### - అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నిరసన




**ఆరిలోవ, జూన్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ వైద్య విజ్ఞాన సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులకు జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం విమ్స్ హాస్పిటల్ లో గురువారం తమ మౌన నిరసన తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధు ల్లో చేరి మూడేళ్లు దాటిన 92 వేలుజీతానికే విధులు నిర్వహిస్తున్నామని కాంట్రాక్టర్ పద్ధతిలో ఆంధ్ర ప్రదేశ్లో పలాస కిడ్నీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు దాదాపు లక్ష 60 వేలు ఇస్తున్నారని అదే క్యాడర్ కు చెందిన తమకు మాత్రం 92 వేలు ప్రభుత్వం ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పీజీ స్టూడెంట్స్ స్టైఫండ్ మాకంటే ఎక్కువ వస్తుంది అని అన్నారు మూడేళ్లు దాటినప్పటికీ రెన్యువల్ చేయలేదని భవి ష్యత్తులో పెంచిన జీతాలతో కాంట్రాక్టు రెన్యూ చేయాలని విమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోరారు అయితే కేవలం ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు మాత్రమే రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేస్తున్నామని 11 గంటలకు యధావిధిగా విధులు నిర్వ హిస్తామని తెలియజేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మా ఆవేదనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యశాఖ మంత్రులు అర్థం చేసుకొని తమకు న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరి నట్లు విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు తెలిపారు.

## ఏడాది పాలనపై కూటమి నేతల సంబరాలు

### సుపరిపాలన బ్రోచర్ ఆవిష్కరణ



**గాజువాక, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా విశాఖ జిల్లా,పాత గాజువాక తెదేపా కార్యక్రమంలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నేతలు భారీ కేక్ ను కట్ చేసి,అనంతరం ఏడాది పాలనపై ముద్రించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతున్నదని తెలిపారు.గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనలో రాష్ట్రం అన్నింటా వెనకబడిందన్నారు.వెంటిలేటర్ పైనుంచి ఇప్పుడిప్పుడే పైకి వస్తున్నామని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి రెండు కళ్ళులాంటివారని నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నేతలు అని కొనియాడారు.వైసీపీ పాలనలో బటన్ లు నొక్కడమే తప్ప అభివృద్ధి అన్నది శూన్యమని పేర్కొన్నారు.రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో పాత గాజువాక గోల్డ్ గాజువాకగా మారనుందని తెలిపారు.మూడు పార్టీలు ఐక్యంగా ముందుకు వెళ్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు.కార్యక్రమంలో కూటమి కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,బొండా జగన్,రాజాన రామారావు,రౌతు శ్రీనివాస్ ,ఇల్లపు లక్ష్మీ ప్రసాద్, బిజెపి కృష్ణంరాజు రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్, నాయకులు గంధం వెంకటరావు,విజయ్ కుమార్,నాగేశ్వరరావు,రాంబాయి,ఉషారాణి,మధులత తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ విమాన ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం

### మృతుల కుటుంబాలను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుంది

### బిజెపి బీసీ నేత మూల వెంకట్రావు.



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** గుజరాత్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం ఘటన అత్యంత దురదృష్టకరమని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు ఆవేదన వెలిబుచ్చారు. అహ్మదాబాద్ నుండి బయలుదేరిన నిమిషాల్లోనే విమానం ప్రమాదానికి గురి కావడం అందులో 241 మంది ప్రయాణికులు మృత్యువాత పడటం విచారకరమని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం బీజే మెడికల్ కాలేజీ పై పడి మరో 20 మంది విద్యార్థులు దుర్మరణం చెందారని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మృత్యువాత పడటం బాధాకరమని మూల వెంకటరావు తెలిపారు. మృతుల కుటుంబాకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే విమానయాన సంస్థ టాటా సన్స్ మృతులకు భారీ నష్టపరిహారం ప్రకటించిందని అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఆదుకుంటుందని వెల్లడించారు ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించిందని త్వరలోనే వివరాలు తెలుస్తాయని తెలిపారు. అత్యంత దురదృష్టకరమైన గుజరాత్ విమాన ప్రమాద ఘటన భారతీయులను కలచివేసిందని ప్రతి ఒక్కరూ బాధితులకు సానుభూతి తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారని తెలియజేశారు.

# యోగా డే కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కు ఎక్కేలా ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంలోని ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి పలు ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది. సుమారు నాలుగు నుంచి ఆరు లక్షల మంది జనాభా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం కూడా అన్ని చర్యలు చేపడుతుంది. పాల్గొనే ప్రతి ఒక్కరికి యోగా మ్యాట్,కిట్, వాటర్ బాటిల్ ఇస్తున్నారు. అయితే భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి భారీ పోలీసు భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ పాటు మరికొంతమంది సీనియర్ ఐపీఎస్ అధికారుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తుకి సన్నాహాలు చేస్తున్నారు. మరో పది రోజుల్లో విశాఖలో యోగా పండుగ ఉండటంతో యోగాంధ్ర పై విశాఖలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత,డోలా బాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. జూన్ 21న ఉదయం 5:30 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ యోగ డే నిర్వహించే ప్రధాన ప్రాంగణానికి చేరుకుంటారు. 12వేల మంది పోలీసు సిబ్బంది భద్రత ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. అంతేకాకుండా మరో పదివేల మంది అధికారులు విశాఖకు వస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారులతో పూర్తి పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ఫైనల్ గా ఈ కార్యక్రమానికి 7లక్షల జనాభా వచ్చేలా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 100 పైగా డ్రోన్ల తో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా రౌడీ షీటర్లు, అల్లరి మూకలను అదుపులో తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా నగరంలో ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు లేకుండా క్షుణ్ణంగా రూట్ మ్యాప్ రూపొందిస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారుల తో ప్రత్యేకంగా ట్రాఫిక్ చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే మంత్రి లోకేష్ హెూం మంత్రి అనిత తో అధికారుల ఈ కార్యక్రమానికి సంబంధించి భద్రత ఏర్పాట్లపై చర్చలు జరిపారు. ప్రధాని రాకతో కట్టుదిట్టమైన భద్రతకు అన్ని రకాల ఏర్పాట్లను చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతిష్టాత్మకంగా భారీ ఎత్తున విశాఖలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వైపే దేశవ్యాప్తంగా వివిఐపీ లు చూస్తున్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు నిమగ్న మయ్యారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, సభలు సమావేశాలు సదస్సులను విశాఖలో విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కూడా అదే స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సన్నద్ధంగా ఉంది.

### అందరూ ఈ యోగా డేను విజయవంతం చేయాలి: హోం మంత్రి అనిత

విశాఖలో జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ డే కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత విజ్ఞప్తి చేశారు. యోగా మన జీవితంలో ఒక భాగమని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే పార్కింగ్ ఏరియా గుర్తించడం జరిగిందన్నారు. 108 ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా నిర్వహిస్తున్నామని చెప్పారు. పాల్గొనే ప్రతి ఒక్కరికి యోగా మ్యాట్, కిట్, వాటర్ బాటిల్ ఇస్తున్నామని తెలిపారు. ప్రతి కిలో మీటర్ కు అంబులెన్స్ పెడతామని వెల్లడించారు. ప్రతి బ్లాక్ లో కూడా ఒక శిక్షకుడు ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని పేర్కొన్నారు. వర్షం పడితే ఏ ఇబ్బంది లేకుండా నిర్వహించాలి అనే ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని మూడో సారి ఏపీకి వస్తున్నట్లు వెల్లడించారు. వెంటిలేటర్ పై ఉన్న ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం ఆక్సిజన్ ఇచ్చిందని కొనియాడారు. జూన్ 21 న ఉదయం 5.30 కి ప్రధాని ప్రాంగణంకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి 12,000 ల మంది పోలీసులు భద్రత ఇస్తున్నట్లు తెలియజేశారు. అందరూ ఈ యోగా డేను విజయవంతం చేయాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

## రయ్... రయ్...

### 15 నుంచి విశాఖ-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీస్

విశాఖ నుంచి త్వరలో మరో రెండు దేశీయ విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 15న విశాఖ-భువనేశ్వర్ మధ్య విమాన రాకపోకలు ప్రారంభం కానున్నాయి. భువనేశ్వర్‌లో మధ్యాహ్నం 12.35 గంటలకు బయలుదేరి 1.55 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటుంది. మళ్లీ విశాఖ నుంచి మధ్యాహ్నం 2.25 గంటలకు బయలుదేరి 3.45 గంటలకు భువనేశ్వర్‌కు వెళుతుంది. ఈ సర్వీస్‌కు సంబంధించిన టికెట్ల విక్రయాలు అప్పుడే ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తరువాత ఒడిశా నుంచి కూడా భారీ స్థాయిలో ప్రయాణికులు విశాఖ నుంచి రాకపోకలు సాగించే అవకాశాలు ఉన్నాయి.

### దేశీయంగా టాప్‌లో ముంబై, బెంగుళూరు

ప్రతి రోజు విశాఖ విమానాశ్రయం నుంచి 32 సర్వీసులు రాకపోకలు సాగిస్తుండగా.. అన్నీ కూడా 76 శాతానికి పైగానే ఆక్యుపెన్సీ ఉంటుండడం విశేషం. కోవిడ్ సమయంలో ప్రయాణికుల సంఖ్య తగ్గినప్పటికీ.. గత మూడేళ్లుగా క్రమంగా పుంజుకుంది. ప్రధానంగా దేశ విమాన సర్వీసుల్లో ముంబై, బెంగుళూరులు టాప్ గేర్‌లో దూసుకుపోతున్నాయి. 90 శాతానికి పైగా ఆక్యుపెన్సీ సాధిస్తున్నాయి. అయితే బెంగుళూరుకు సర్వీసులు తగ్గడంతో సీట్ల సామర్థ్యం కూడా తగ్గింది. దీంతో 94.7 శాతం ఆక్యుపెన్సీలో బెంగుళూరు సర్వీసులు నడిచాయి. వీటితో పాటు హైదరాబాద్, చెన్నై నగరాలకు కూడా ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఢిల్లీకి మాత్రం నెల రోజుల్లో 4 శాతం మేర ఆక్యుపెన్సీ తగ్గినప్పటికీ.. 80 శాతానికి పైగా ప్రయాణికులతో నిత్యం సర్వీసులు నడుస్తున్నాయి.

### భోగాపురంపై ఆసక్తి

విశాఖ అంతర్జాతీయ విమానశ్రయం తూర్పు నావికాదళం పరిధిలో ఉంది. దీంతో భద్రతా చర్యల్లో భాగంగా 24/7 విమాన సర్వీసులకు అనుమతి లేదు. అలాగే పెరుగుతున్న ప్రయాణికులు, విమాన సర్వీసులకు రన్‌వేలు పెంచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఎయిర్‌పోర్టులో విస్తరణకు ఆ అవకాశం లేకపోవడవంతో భోగాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. మరో ఏడాదిలో భోగాపురం నుంచి విమానం ఎగరాలన్న లక్ష్యంతో పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు నిర్మాణ సంస్థ జీఎంఆర్ ఇప్పటికే ప్రకటించింది. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే కోస్తా నుంచి ఒడిశా వరకు ప్రయాణికుల తాకిడి పెరుగుతుంది. దీంతో భోగాపురం ఎయిర్‌పోర్టులో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ విమానయాన సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇప్పటికే ఖతార్ ఏవియేషన్ ఫండ్ భోగాపురంలో ఇన్వెస్ట్‌మెంట్ చేసేందుకు సముఖత వ్యక్తం చేసింది. దీంతో పాటు మరికొన్ని సంస్థలు కూడా ప్రభుత్వంలో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఏయు బ్రాండింగ్ అసోసియేట్ డైరెక్టర్‌గా సాల్మన్ బెన్నీ



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్ న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీ ఔట్రీచ్ బ్రాండింగ్ అండ్ మీడియా అసోసియేట్ డైరెక్టర్ గా నియమితులైన ఆంగ్ల విభాగం ఆచార్యులు డాక్టర్ ఎన్.సాల్మన్ బెన్నీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రెస్ అండ్ మీడియా రిలేషన్స్ డైరెక్టర్ మరియు జర్నలిజం ఆచార్యులు చల్లా రామకృష్ణ ఆచార్య బెన్నీ కి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆచార్య రామకృష్ణ మాట్లాడుతూ ఆచార్య బెన్నీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం బ్రాండింగ్ నూతన ఒరవడి సాధిస్తుందని అన్నారు. ఆచార్య రామకృష్ణ ఆచార్య బెన్నీ ని సత్కరించారు. పత్రికా సంబంధాల అధికారిగా, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ గా గత 33 సంవత్సరాలుగా అందించిన విశేష సేవలను, ఆచార్య బెన్నీ కొనియాడారు. 2006 లో కామన్వెల్త్ నుండి బెస్ట్ పి ఆర్ ఓ గా కెనడా లో అవార్డు ను ఆచార్య రామకృష్ణ అందుకున్నారు. ప్రస్తుతం జర్నలిజం విభాగం బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా ఆయన వ్యవహరిస్తున్నారు.

## కూటమి సుపరిపాలనకు ఏడాది పూర్తి: మేయర్ పీలా





**విశాఖపట్నం, జూన్ 12, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది కాలం పూర్తి అయిందని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర పరిపాలన చేస్తుందని, అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి జరుగుతున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా బిజెపి,జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పొరే టర్ల తో కలసి కేక్ ను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలన కు ఏడాది పూర్తయిందని ,అందుకు రాష్ట్ర ప్రజలు ఓట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన సందర్భంగా ఎంతో సంతోషంగా వేడుకలు జరుపుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే వృద్ధులకు 4000 దివ్యాంగులకు 6000 రూపాయలు పించన్లను పెంచారని, గత ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లను ను తెరిచి ఎంతో మంది పేద ప్రజలకు 5 రూపాయలకే కడుపునిండా ఆహారాన్ని పెడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కొల్లగొట్టినప్పటికీ అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుందని తెలిపారు. అందులో భాగంగా నేడు తల్లికి వందనం ప్రారంభించారని, ఇప్పటికే దీపం పథకం అమల్లోకి తీసుకొచ్చారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధిత కాలంలో నిరుద్యోగ భృతి కు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ విశాఖను ఆర్థిక రాజధానిగా నెలకొల్పేందుకు అనేక ఐటీ పరిశ్రమలు ఈ రాష్ట్రానికి తీసుకు వస్తున్నారని, వైయస్సార్సీపి నాయకులు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని దుష్ట ప్రచారం చేస్తున్నారని అది రెడ్ బుక్కు కాదని ప్రజా పాలన బుక్ అని తెలుసుకోవాలన్నారు. అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి దిశగా మేయర్ గా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నానని, అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు కల్పించడానికి ప్రణాళికలు చేపడుతున్నానని, ప్రజా సంక్షేమమే దిశగా జీవీఎంసీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, విశాఖ నగరంలో ప్రజాప్రతినిధులు, వార్డు కార్పొరేటర్లు సహకారంతో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు చేపడుతున్నామని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి యోగాను పరిచయం చేసి 10 సంవత్సరాల పూర్తయి 11వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమాలను 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం అయిన జూన్ 21న నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు తోపాటు చరిత్రను ఈ విశాఖ నగరం సృష్టిస్తుందన్నారు. అందుకు విశాఖ నగర ప్రజలందరూ యోగాంధ్ర 2025 కార్యక్రమాలు పాల్గొని యోగా దినోత్సవం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కూటమి కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, జూన్12, మేజర్ న్యూస్‌బీ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా గురువారం నుండి అన్ని ప్రభుత్వ స్కూల్స్, కాలేజిల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు మరియు ఎస్సీ, ఎస్టీ, బి సి, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మరింత నాణ్యతగా భోజనం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గురువారం జిల్లాలో అన్ని పాఠశాలలకు మరియు సంక్షేమ హాస్టళ్లకు గాను అవసరమైన సన్న బియ్యం పౌర సరఫరాల సంస్థకు సంబంధించిన 15 మండల స్థాయి గోదాముల నుండి ఈనెల 12 గురువారం న జిల్లా వ్యాప్తంగా 1418 ప్రభుత్వ పాఠశాలలు, 136 ఎస్సీ, ఎస్టీ, బి సి, సంక్షేమ హాస్టల్స్ కు 16,898 ప్యాకేట్లు నాణ్యమైన సన్న బియ్యం 25 కేజీల సంచుల్లో పంపిణి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. దీని నిమిత్తం ప్రతి బస్తాకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి సన్న బియ్యనికి సంబందించిన సమాచారం మొత్తం రైతు వివరాము నుండి టెక్నికల్ అసిస్టెంట్ సంబందించిన వివరాలు పొందుపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆ ప్రకటనలో తెలిపారు.



### ప్రధాని పిలుపుతో ఒక చెట్టు కార్యక్రమంలో

## మొక్క నాటిన ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 12 ,మేజర్‌న్యూస్:** పర్యావరణ రక్షణ కోసం గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా గురువారం అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ , అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు తదితరులు.

## ఉమ్మడి జిల్లాలో 410 కోట్లు ఉపాధి బకాయిలు

### మార్చి నుంచి ఒక్కరూపాయి కూడా చెల్లించని ప్రభుత్వం



**దేవరాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పని చేసిన వేతనదారులకు ప్రభుత్వం రూ.410 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న తెలిపారు. గురువారం దేవరాపల్లిలో మాట్లాడారు. మార్చి 20వ తేదీ నుంచి వేతన దారులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఇప్పటివరకు రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం ఇకపై పూర్తిగా కేంద్రం చేతికి వెళ్లనున్నదని పేర్కొన్నారు.ఇప్పటి వరకు 13 వారాలు నుండి బిల్లులు చెల్లించకుడా కూలిలు పోట్ట కోడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 20 నుండి శ్రామికులకు ఒక్క రూపాయి కూడా చేల్లించ కుండా నిసిగ్గుగా వ్యహరిస్తుందని.. ఇంతటి దౌర్బగ్యపు పరిస్థితి చట్టం వచ్చిన తరువాత ఎప్పుడు లేదన్నారు. గామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం ద్వారా కేటా ఇచ్చే మేటిరియల్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుండదన్నారు. ఈపథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్య వేక్షణలో విధులు నిర్వహించాలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తు తున్నాయని తెలిపారు అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం గోప్పలు చేప్పుకుంటుందని తెలిపారు అవినీతి నిర్మూలించాలంటే దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలి, తప్ప కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడ మేమిటని ప్రశ్నించారు. దీని వలన పనుల కల్పన పూర్తిగా తగ్గి పోతాయని తెలిపారు. ఈయాప్ వలన ఉపాధి హామీ పథకం పై రాష్ట్రాలు తమ హక్కులను పూరిగా కోల్పోవడం జరుగు తుందని అగ్రహారం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా బిల్లులు చేల్లింపులు చేయక పోవడం నిదులు కోరత విదించడం వంటి చర్యలకు పూనుకుంటుందని తెలిపారు.కోత్త మెలుకవలు పెట్టి ఉపాధి ఉసురు తీయాలని చూస్తుందని తెలిపారు. యోగా పేరుతో ప్రజలు సమస్యలు పక్కదారికి మళ్ళీంచి కూలీలు భకాయిలు చేల్లింపులో నిసిగ్గుగా వ్యహరిస్తుందని తెలిపారు. శ్రామికులకు సమాదానం చేప్పలేక ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. వెంటనే 13 వారాలుగా చేల్లించని భకాయిలు వెంటనే చేల్లించాలి దీనిపై కూలీలను ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున అందోళన చేయాలని శ్రామికులకు వెంకన్న పిలుపునిచ్చారు.

### యోగాంధ్ర కార్యక్రమం పాల్గొన్న

## కలెక్టర్, మంత్రి అనిత, సీఎం రమేష్, ఎమ్మెల్యేలు




**అచ్చుతాపురం, జూన్ 12, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం ఏపీఐఐసీ వన్ స్టాప్ సెంటర్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం. పారిశ్రామిక వాడలో కార్మికులతో థీమటిక్ యోగ కార్యక్రమం. యోగ కార్యక్రమంలో పాల్గొన్న. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ హెూం మంత్రి వంగలపూడి అనిత,అనకాపల్లి ఎం.పి సీఎం రమేష్, ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బండారి సత్యనారాయణ మూర్తి ఎమ్మెల్యే..సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం యోగాని బహుమతిగా ఇచ్చింది.యోగ మూలాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోంది. ప్రతీ ఒక్కరికి యోగ అవసరం. యోగాతో ప్రశాంతత, విశ్రాంతి లభిస్తుంది అన్నారు. అధికారులు కార్మికులు కంపెనీ యాజమాన్యం జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు..

## ఎస్ ఎస్ ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు 55 లక్షల నష్టపరిహారం

**పరవాడ, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఫార్మా ఎస్ ఎస్ పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగులు పరమచంద్రశేఖర్ సరగడం కుమార్ కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యం 55 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఎందుకు ముందుకు రావడంతో మృతుల కుటుంబ సభ్యులకు దహన ఖర్చులతో పాటు కొంత నగదును అందించినట్లు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక అధికారులు తాసిల్దార్ అంబేద్కర్ సీఐ మల్లికార్జునరావు , టిడిపి నాయకులు అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నురు వెంకటరమణ తానం సర్పంచ్ కన్నూరు దేవి, సిఐటియు నాయకులు సత్యనారాయణ,పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులతో కలిసి మృతిని కుటుంబ సభ్యులతో చర్చలు జరిపి నష్టపరిహారం విషయాన్ని తేల్చారు.

### జనసేన పార్టీ ఉపాధ్యక్షునిగా పరదేశి నాయుడు

**పరవాడ ,జూన్ 12, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా తానం కు చెందిన వర్రీ పరదేశి నాయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పరదేశి నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షులు చేసిన పెందుర్తి శాసనసభ్యులు రమేష్ బాబు ,పరవాడ మండలం ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాస్ కాసులు తో కలిసి పనిచేసి మండలంలో జనసేన పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.









## రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**గరుగుబిల్లి, జూన్ 12 ,మేజర్ న్యూస్:** రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండ ల పరిధిలోని నాగూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం రాయితీపై మంజూరు చేసిన వరి విత్తనాలను మధుసూదనరావు పంపిణీ చేశారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు సూధనరావు మాట్లాడుతూ రైతు పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అని పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా గత ఏడాది రైతులు పండించిన ధాన్యమును సకాలంలో కొనుగోలు చేసి మద్దతు ధరను 24 గంటల్లో రైతుల బ్యాంకు ఎకౌంట్లో డబ్బులు వేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలి పారు.గడిచిన ఐదు సంవత్సరాలలో రైతులు పడిన కష్టాలను చూసి చెల్లిం చిన కూటమి ప్రభుత్వం రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో వరి విత్తనాలనుండి, రైతులు పండించిన దాన్యమును ఎప్పటికప్పుడు కొను గోలు చేయడంతో పాటు, 24 గంట ల్లో డబ్బులు వేయడం జరిగిందన్నా రు.త్వరలోనే రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకమును అందజేయడం జరుగు తుందని మధుసూదనరావు వెల్ల డించారు.ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఏఈఓ పాల్గొన్నారు.

## యోగాంధ్ర జిల్లా స్థాయి పోటీలను పర్యవేక్షించిన డీఆర్వో



**పార్వతీపురం,జూన్12, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీల్లో ఉత్తమైన ప్రదర్శన కనబర్చి,గుర్తింపు తీసుకురావాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత కోరారు. కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలను గురువారం ఆమె పర్యవేక్షణ చేశారు.పిల్లలు ఏ మేరకు నైపుణ్యం ప్రదర్శిస్తున్నారో పరిశీలించారు.జిల్లాలో ఈ నెల 2 నుండి 6 వరకు నిర్వహించిన వివిధ మండల,పట్టణ స్థాయి యోగాంధ్ర పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో యోగా పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాల్లో బాగంగా గత నెల 21 నుండి షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు జిల్లాలో నిర్వహిస్తున్నామని ఈ క్రమంలో జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించడం జరుగుచున్నదనీ శనివారం వరకు కొనసాగుతున్న ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వయస్సు ప్రాతిపదికన 10నుండి18సం, 19నుండి35సం. మరియు 35 సం.పై బడిన వారికి సోలో యోగా విభాగానికి చెందిన ఆసనాలు,సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, మెడిటేషన్,యోగా గ్రూప్ ప్రదర్శన,యోగాపాటలు,చిత్రలేఖన,స్కిట్,యోగా క్విజ్,స్లొగన్స్,పోస్టర్,ఎస్సే, యోగా ఫోటోగ్రఫీ మొదలగు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గెలుపొందినవారు రాష్ట్ర స్థాయి యోగాంగ్ర పోటీల్లో ఉత్తమమైన ప్రదర్శన చూపి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యోగాంధ్ర జిల్లా కన్వీనర్ (పిఓ-ఆర్బీఎస్కె) డాక్టర్ టి. జగన్ మోహనరావు,ఆయుష్ వైద్యాధికారి డా.సుశీల,జిల్లా కన్సల్టెంట్ డా రఘు,ఆయుష్ వైద్యులు డా హేమాక్షి, డా.వర్మ,యోగా మాస్టర్స్ మోహన్ గంటాయత్, జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలన ఏడాది విజయోత్సవాలు



**పాలకొండ, జూన్ 12, మేజర్ న్యూస్** మండల కేంద్రంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు, అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇంచార్జ్ పడాల. భూదేవి సూచనలతో కూటమి ఏడాది పాలన విజయోత్సవాలు నిర్వహించారు. పాలకొండ మండల కేంద్రం లో టీడీపీ పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ పడాల.భూదేవి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సమావేశం లో ఎఎంసీ వైస్ చైర్మన్ ముంజేటి త్రినాథరావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏడాది లో సంక్షేమం- అభివృద్ధి రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసారాని అన్నారు. ఇంచార్జ్ పడాల. భూదేవి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు తొలి అడుగు పడి నేటికీ సంవత్సరకాలం సందర్భంగా ప్రభుత్వంకు ఇంత భారీ మెజారిటీతో ఈ అవకాశం అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ శుభాభినందనలు.. కూటమి విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. హామీ ఇచ్చిన ప్రకారం ఈరోజు 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం 15000/-రూపాయలు విడుదల చేయటం జరుగుతుంది. ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచియా బస్సు ప్రయాణం కల్పిస్తారు, ఈ విధంగా సంక్షేమ పథకాలు టీడీపీ చంద్రబాబు తప్ప ఎవరూ చేయలేరని అన్నారు.ఈ కార్యక్రమం లో శాసపు సర్వారావు, చొంగ శివనంద, అల్లు బుల్లిబాబు, ఎఎంసీ డైరెక్టర్లు కొప్పార సుభాషిణి, యామల రత్నకుమారి, రవి ,ఈశ్వరరావు గుమ్మడి గోవిందా, గుమ్మడి ఉమామహేశ్వర రావు, నీటి సంఘం అధ్యక్షులు,తదితరులు, నాయకులు సియూబీ ఇంచార్జ లు పాల్గొని సంబరాలు నిర్వహించారు.

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జూన్, 12,మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమ%శీ%లు, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్య క్రమాలు జరిగాయి.అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించా రు.అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమంలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈహెూమములు చేయించుకోవడంవల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈహెూమంలు కార్య క్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు.పూజా కార్యక్రమాల్లో నాయుడువలస , పాలకొండ, ఒడిస్సా రాష్ట్రం సిమిలిగుడ, బిత్రపాడు, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేయడం జరిగిందని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరిం చారు.

## మన్యంలో సమస్యలు పరిష్కారం చేయని టీడీపీకి సంబరాలెందుకు?

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగు నాయుడు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 12 (మేజర్ న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లాలో సమస్యలు పరిష్కారం చేయని తెలుగుదేశం ప్రభుత్వంకు సంబరాలు ఎందుకని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ప్రశ్నించారు. గురువారం గుమ్మలక్ష్మీపురంలో పార్టీ మండల కమిటీ సమావేశం సందర్భంగా వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, సూపర్ సిక్స్ ఇస్తామని చెప్పి ఇంతవరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు.ఎండియు వాహనాలతో మారుమూల ప్రాంత గిరిజనులకు ఇంతవరకు బియ్యం అందేవని, ఇప్పుడు గిరిజనులు 5 నుండి10 కిలోమీటర్లు నడిచి వచ్చి రేషన్ బియ్యం తీసుకొని వెళ్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదు సరి కదా ఉన్న సౌకర్యాలు తీసేసారని అన్నారు. అలాగే జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులైన జంఝావతి, గుమ్మడిగడ్డ, ఆడారుగడ్డ, వనకాబడి గడ్డ, జంపర్ కోట గడ్డ, రాళ్లగడ్డ, తోటపల్లి టైల్యాండ్ తో పాటు గిరిజన ప్రాంతంలో ఉన్న చెక్ డాములు పూర్తి చేస్తే అతి తక్కువ ఖర్చుతో పూర్తయి పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రతి సెంటు భూముకి నీరు వెళ్తుందని కానీ, వీటిని పూర్తి చేయడం లేదని, గోదావరి - బనకచర్లకు 80 వేల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్ట్ కడతామనీ చంద్రబాబు నాయుడు ప్రకటిస్తున్నారని అన్నారు.మన్యం జిల్లాలో ఇవి కనిపించడం లేదని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఒత్తిడి చేయడం లేదని అన్నారు. అలాగే గిరిజన యూనివర్సిటీ ,గిరిజన ఇంజనీరింగ్ కాలేజ్ పూర్తిగా ఇంతవరకు ప్రారంభించలేదని, ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వాసితులకు నష్టపరిహారం కూడా ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు తీయడానికి మంత్రి సంధ్యారాణి మొట్ట మొదటి సంతకం చేశానన్నారని ఇంత వరకు ఆ ఫైల్ ఎక్కడుందో ఆమెకే తెలియదని ఎద్దేవా చేశారు. అలాగే భద్రగిరి, కురుపాం, పాలకొండ, సీతంపేట ,సాలూరు, పార్వతీపురం ఏరియా హాస్పిటల్ లు జిల్లా కేంద్ర హాస్పిటల్ లో రోగులు ఒక్కొక్క బెడ్ కి ముగ్గురు నుంచి, నలుగురు ఉన్నారని, వీరికి కనీసం తాత్కాలిక బెడ్ లు కూడా ఏర్పాటు చేసి వైద్యం అందించాలన్న ఆతృత కూడా ప్రభుత్వానికి కానీ, ప్రజా ప్రతినిధులుకు లేదని అన్నారు. జీవో నెంబర్ 3 ని పునరుద్ధరిస్తామని కురుపాం సభలో చెప్పిన చంద్రబాబు జీవో నెంబర్ 3నీ ఇవ్వలేదని, స్పెషల్ డిఎస్సి తీయలేదని అన్నారు.అలాగే ఉపాధి బకాయిలు గత ఎనిమిది వారాల నుండి కూలీలకు ఇవ్వకపోతే ఇక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని అన్నారు.జీడి, చింత ప్రోసేసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు గానీ చేయలేదని అలాగే సీతానగరం మండలం లచ్చయ్యపేట లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని మేము అధికారంలోకి వస్తే ప్రారంభిస్తామన్న పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర కి ఇప్పుడా షుగర్ ఫ్యాక్టరీ ఎక్కడ ఉందో తెలియదని అన్నారు. పూర్ణపాడు లాభేసు వంతెన ఎప్పటికీ పూర్తి చేస్తారని, మన్యం జిల్లా నుండి ఏనుగులను ఎప్పుడు తరలిస్తారని ప్రశ్నించారు. ఈ మేరకు తెలుగుదేశం ప్రభుత్వం సంబరాలు చేసుకోవాలంటే పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ సమస్యలన్నీ పరిష్కారం చేసి సంబరాలు జరుపుకోవాలని, లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండంగి రమణ, పార్టీ మండల కమిటీ సభ్యులు మండంగి శ్రీనివాసరావు, బిడ్డిక శంకర్రావు, పువ్వల తిరుపతిరావు, మండంగి సన్యాసిరావు, మండంగి సుబ్బారావు, మండంగి నూకయ్య పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రభుత్వ విప్ దిగ్భ్రాంతి.



**గుమ్మలక్ష్మీపురం, జోన్ 12 (మేజర్ న్యూస్):** అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే కూలిపోయి, సివిల్ ఆస్పత్రి సమీపం లోని జనవాసాలపై పడింది. ఈ ఘోర ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మంది ప్రయాణికులు, సిబ్బంది తీవ్రమైన ప్రమాదానికి గురయ్యారు. ఈ అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన అని అన్నారు.

## లే అవుట్లు పై పక్కా గా నివేదిక తయారు చేసి ఇవ్వాలి

### మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి జూన్ 12: మేజర్ న్యూస్:** పట్టణం లో నిర్మాణం, పూర్తి అయిన భవనాలకు అనుమతులు ఉన్నదీ,లేనిదీ మరియు లే అవుట్ల్ కు అనుమతులు ను పరిశీలించి నివేదిక తయారు చేసి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ తెలిపారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో అన్ని సచివాలయాల వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, టౌన్ సర్వేయర్ మరియు టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరంపురపాలక సంఘ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని ఆథరైజ్డ్ లే అవుట్లు మరియు అనాథరైజ్డ్ లే అవుట్లు ఉన్నాయో గుర్తించి నివేదిక తయారుచేసి సమర్పించాలని తెలియజేశారు. ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు ప్రతిరోజు వార్డులలో తిరిగి జరుగుతున్న భవన నిర్మాణాలను పరిశీలించి వాటికి నిబంధనల ప్రకారం ప్లాన్ ఉన్నదీ లేనిదీ పర్యవేక్షించాలని చెప్పారు. ప్లానులకు విరుద్దంగా జరిగిన నిర్మాణాలను గుర్తించి టౌన్ ప్లానింగ్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణ సామగ్రి రోడ్లపైన వేసి పాదచారుల కు మరియు వాహన చోదకులకు ఇబ్బందులు కలిగిస్తున్నవారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పురపాలక సంఘ ఆస్తులు అయిన పార్కులు, ఖాళీ స్థలాలు, ఫుట్ పాత్ లు మరియు రోడ్లు ఆక్రమణలకు గురి కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. బొబ్బిలి- బలిజిపేట రోడ్డు విస్తరణ జరిగిన సమయంలో స్వచ్ఛందంగా స్థలాలను ఇచ్చిన వారిలో ఇంకనూ టి.డి.ఆర్. బాండ్లు రావలసిన వారిని గుర్తించి వారికి వెంటనే టి.డి.ఆర్. బాండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని సచివాలయాల వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, టౌన్ సర్వేయర్ మరియు టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



**బొబ్బిలి,జూన్ 12: మేజర్ న్యూస్:** విద్యార్థులు పోషకాల తో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యానికి మంచిదని మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ తెలిపారు.ఈ మేరకు గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా గౌరవ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశములు ప్రకారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాలతో కూడిన సన్నబియ్యం కార్యక్రమాన్ని బొబ్బిలి నియోజక వర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీయుత బేబినాయన ఆదేశములు ప్రకారం స్థానిక శ్రీ వేణుగోపాల మునిసిపల్ ఉన్నత పాఠశాలలో బొబ్బిలి మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీ రాంబార్కి శరత్ చేతుల మీదుగా ప్రారంభించబడినది. విద్యార్థులంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పోషకాలతో కూడిన ఆహారాన్ని పాఠశాలలో తీసుకొని ఆరోగ్యవంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లు పంపిణీలో భాగంగా విద్యార్థులకు ఉచిత నూతన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ ని ఆయన చేతుల మీదుగా జరిగినది. అలాగే సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా అర్హులైన ప్రతి విద్యార్థికి వారి యొక్క తల్లుల ఖాతాలో తల్లికి వందనం పథకం లో భాగంగా జులై 5వ తేదీన నగదు జమ చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10, 11 మరియు 12 వ వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి శ్రీనివాస రావు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు

### బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు



**రామభద్రపురం, జూన్ 12( మేజర్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు హెచ్చరిం చారు. మండల పరిధిలోని కొండకెంగువ గ్రామంలో బుధవారం రాత్రి సంకల్పం కార్యక్రమంపై గ్రామస్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను వేధించిన వారిపై పోక్సో కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. అలాగే మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి యువత పోకూడదని సూచించారు వీటివలన కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అలాగే గంజాయి అక్రమంగా రవాణా చేసిన వారిపై నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా ఏటీఎంల వద్ద ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకు అధికారులం అని చెప్పి అపరిచితులు ఫోన్లు చేస్తారని వాటిపై స్పందించరాదన్నారు. మద్యంతాగి వాహనాలు నడపరాదని, దీనివలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ద్విచక్రవాహచౌదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఆరకంగా ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి కబ్జాపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి: సిపిఐ డిమాండ్




**బొబ్బిలి, జూన్ 12:మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సుమారు రెండున్నర ఎకరాలు కబ్జా వ్యవహారంపై జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం సిపిఐ నాయకులు కోట అప్పన్న, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుందని గతంలో పలుమార్లు బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఇదే అదునుగా లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ఉన్న ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు రెచ్చిపోయి కబ్జా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ నిద్ర వ్యవస్థలో ఉందని ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవెన్యూ యంత్రాంగమే ఇలా వ్యవహరిస్తే మరి ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. పట్టణంలో యదేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని పక్క ఆధారాలతో తాహసీల్దారు కి ఇచ్చినప్పటికీ భూ కబ్జా కార్లపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ఈ జాప్యం వెనుక ఎవరి స్వప్రయోజనాలు దాగి ఉన్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఏదైతే శ్రీ లక్ష్మీ శ్రీనివాస భూముల్లో ఆక్రమణలు అలాగే బొబ్బిలి పట్టణంలో జరుగుతున్నటువంటి భూకబ్జాలపైన సమగ్ర విచారణ చేపట్టి కబ్జాలకు గురి అయినటువంటి ప్రభుత్వ భూములను ఇల్లు లేని నిరు పేదలకు పంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు కే వెంకట సత్యనారాయణ. జి. తౌడు పాల్గొన్నారు.

## డాక్టర్ అప్పారావుకి అభినందనలు



**బొబ్బిలి, జూన్ 12:మేజర్ న్యూస్:** బొబ్బిలి ప్రాంతీయులు ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ కే. వి. అప్పారావు ను ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ మెంబెర్ గా ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో గురువారం ఆయన కార్యాలయంలో కారుణ్య, రోటరీ చైర్మన్ జె సి రాజు , కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు డాక్టర్ అప్పారావు ను అభినందిస్తూ దుస్సాలువాతో సత్కరించారు. సుదీర్ఘ కాలం గా కంటి సంబంధిత వ్యాధుల బారిన పడిన వారికి నాణ్యమైన సేవలు అందిస్తున్న డాక్టర అప్పారావు కు గుర్తిస్తూ మెడికల్ కౌన్సెల్ లో స్థానం కలిగించడం బొబ్బిలి పట్టణానికి గర్వకారణం అని మరిన్ని ఉన్నత పదవులలో భాద్యతలు చేపట్టాలని జె సి రాజు ఈ సందర్భంగా కోరారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాలు



**రామభద్రపురం, జూన్ 12( మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని అంగన్వాడీ-2,3 కేంద్రాల్లో మరియు ఆరికాతోట బూసేయవలస సెంటర్ లో మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలను చేసినట్టు అంగన్వాడీ సూపర్వైజర్ బి. సూర్యకుమారి రత్నకుమారి తెలిపారు. అలాగే 5 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికేట్లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలు, గుడ్లు, అన్నం అందిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో శారీరక, మానసిక మేధాభివృద్ధి చెందడానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదంచేస్తాయన్నారు. ఈ కేంద్రాల్లో ఆటలు, పాటలు నేర్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధమ్మ, రమణమ్మలు సత్యవతి శాంతికుమారి మంగమ్మ రాజేశ్వరి వెల్పర్ రామాలక్ష్మి పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు బానిసైతే భవిష్యత్తు నాశనం



**నెల్లిమర్ల, జూన్ 12, మేజర్ న్యూస్:** యువత చెడు వ్యసనాలకు లోనైతే బంగారు భవిష్యత్ నాశనమవుతోందని నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ సూచించారు. జరజాపుపేట, కొండగుంపాం గ్రామాల్లో అల్లరి చిల్లరగా తిరుగుతూ, చెడు వ్యసనాలకి బానిసలు అయిన పలువురు యువకులను గుర్తించి, వారి తల్లిదండ్రుల సహకారంతో నెల్లిమర్ల ఎస్సై గురువారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చెడు వ్యసనాలకు లోనై, నేరాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, ఒక్కోసారి జైలుకు పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. వారి ప్రవర్తనపై ప్రతిరోజూ నిఘా ఉంటుందన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటిడిఏ డిప్యూటీ డిఈఓ రామ్మోహన్‌రావు



**సీతంపేట జూన్ 12 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటీడిఏ ఉపవిద్యాశాఖధి కారిగా గున్న రామ్మోహన్ రావు భాధ్యతలు చేపట్టారు. కే ఆర్ పురం ఐటీడీ ఏ నుండి సీతంపేట కు బదిలీ పై వచ్చారు. ఇంత వరకూ సీతంపేట డిప్యూటీ డి ఈ ఓ గా పనిచేసిన కే రవి ప్రసన్న కుమార్ కు కే ఆర్ పురం కి బదిలీ జరిగింది. రామ్మోహన్ రావు గతంలో పి ఎం ఆర్ సి ఓ ఎస్ డి గా పనిచేసిన అనుభవం ఉంది.

## గిరిజనులకు కూటమి ప్రభుత్వం చేసింది గుండు సున్న: రంజిత్‌కుమార్

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 12 (మేజర్ న్యూస్):**రాష్ట్రంలో కూటమి ఏడాది పాలనలో గిజనులకు చేసింది "0"సున్నా అని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పెన్షన్, తల్లికి వందనం లాంటివి అందరితో పాటు గిరిజనులకు వచ్చింది తప్పితే గిరిజనులకు ప్రత్యేకంగా ఏమి చేయలేదని అన్నారు. చివరకు 1/70 చట్టం సవరించి గిరిజనులకు భూమి పై హక్కు లేకుండా చేసే కుట్రలు చేసారని వివరించారు."మెగా డిఎస్సీ "గిరిజనులకు "దగా "చేసే డిఎస్సీ గా జరిగిందని వివరించారు. గిరిజన ఉద్యోగాలు గిరిజనులకు ఇస్తాం అన్న ముఖ్యమంత్రి హామీ నేటి వరకు అమలు కాలేదని అన్నారు. కనీసం "ట్రైకారు " ద్వారా గిరిజనులకు ఎటువంటి ఋణం కానీ, ఉపాధి కానీ చూపించ లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. జీ సీ సీ ద్వారా గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేదని తెలిపారు. కనీసం పార్వతీపురం, సీతంపేట ఐ టీ డి ఏ లకు రెగ్యులర్ పి ఓ లను నియమించలేదని అన్నారు. గిరిజన విద్యార్డులు విద్యా సంస్థల్లో చదువుతూ ప్రతీ ఏటా పిట్టల్లా రాలిపోతున్న కనీసం ఆయా వస్తే గృహాల్లో ఏ ఎన్ ఎమ్ నియామకాలు లేవన్నారు. కాబట్టి కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు చేసింది మాత్రం గుండు సున్నా అని అన్నారు.

## గిరిజన విద్యారంగంలో సమస్యలు పరిష్కరించండి: సురేష్

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 12 (మేజర్ న్యూస్):** పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లా సురేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పార్వతిపురం మనీ జిల్లాలో పలు ఆశ్రమాలలో సరైన వసతులు, సదుపాయాలు లేక అరకొర భవనాలలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతూ చదువులు సాగిస్తున్నారన్నారు. వసతి గృహాలలో బోధనేతర సిబ్బందిలు మరియు కుక్కు, కమాటీలు, వర్కర్లు లేరనీ, సిబ్బందినీ కూడా నియమించాలన్నారు. ఆశ్రమాలలో ఆరోగ్య సిబ్బందిలను వేస్తామని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి బాధ్యతలు తీసుకున్న వెంటనే మొదటి సంతకం పెట్టారని కానీ నేటి వరకు దానిని అమలుపరచలేదని అన్నారు. సంవత్సరం గడుస్తున్న ఆరోగ్య సిబ్బందినీ భర్తీ చేయలేదన్నారు. ఈ మధ్య సెలవులలో కొటికిపెంట ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని అనారోగ్యంతో సాలూరు ఆస్పత్రిలో విద్యార్థి మరణించిందనీ, ఇకనైనా ఆశ్రమాల్లో ఆరోగ్య సిబ్బందిలను నియమించాలనీ డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు విద్యా వైద్యం సక్రమంగా అందించాలన్నారు. విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేసి బాలికల వసతి గృహాలకు ప్రహరీ గోడలు నిర్మించాలన్నారు. బ్యాక్ లాగ్ పోస్టు భర్తీ చేయాలనీ, గిరిజన విద్యాలయాలు పలు సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఆదర్శ పాఠశాలల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**మెరకముడిదాం, జూన్ 12, మేజర్ న్యూస్:** స్థానిక ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతితో పాటు 7,8,9 మరియు ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో మిగిలిపోయిన సీట్లను, భవిష్యత్ లో ఏర్పడిన ఖాళీ సీట్లను భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్,డి.వి ఎస్.అరుణ ఒక ప్రకటనలో తెలియజేసారు. వీటి కోసం ఆన్లైన్ లోనూ, ఆఫ్లైన్ లోనూ దరఖాస్తులు స్వీకరించ బడతాయని ప్రిన్స్ పాల్ డి.వి. యస్ అరుణ తెలియ జేశారు. ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించేందుకు ఈనెల 5 నుంచి 20 వరకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆన్ లైన్లో 10 నుంచి 20 వరకు దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. గతంలో ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు పాఠశాల స్థాయిలోఈ నెల 24వ తేదీన పరీక్ష నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

## సుపరిపాలనకు సంవత్సరం

### గ్రామాల్లో విజయోత్సవాలు నిర్వహించుకున్న టీడీపీ నాయకులు



**గరుగుబిల్లి, జూన్ 13, మేజర్ న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావు ఆదేశాల మేరకు,కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సూచనలతో కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గురు వారం తెలుగుదేశం పార్టీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. ఈమేరకు మండల పరిధిలోని నాగూరు గ్రామంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభి వృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,సంతోషపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పం చ్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంబటి తవిటినాయుడు (రాంబాబు) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయోత్సవాలను నిర్వ హించడంతోపాటు కేకులను కట్ చేశారు.అదే విధముగా మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల తిరుపతినాయుడు, తదితరుల ఆధ్వర్యంలో విజయోత్సవాలను నిర్వహించిన అనంతరం కేకును కట్ చేశారు.నాగూరు గ్రామంలో జరిగిన సమా వేశంలో కొప్పల వెలమ సంక్షే మము మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏడాదిలో సంక్షేమ%శీ%, అభివృద్ధి రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అంబటి తవిటినాయుడు (రాంబా బు) మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు.

## వసతి గృహాల లో మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలి

### బొబ్బిలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు



**బొబ్బిలి, జూన్ 12: మేజర్ న్యూస్:**పట్టణం లో ఉన్న అన్ని వసతి గృహాల లో మౌలిక సదుపాయాలు పక్కా గా ఉండాలని బొబ్బిలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు తెలిపారు. ఈ మేరకు గురువారం పట్టణం లోని ప్రభుత్వ వసతి గృహాల ను పరిశీలించారు.ఈ సందర్భంగా మేడం మాట్లాడుతూ గౌరవ జిల్లా న్యాయమూర్తి ఆదేశాలు మేరకు వసతి సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే విద్యార్థులు కు నాణ్యమైన పోషకాలు తో కూడిన ఆహారాన్ని ఇవ్వాలని మరియు వంటగది, త్రాగు నీరు, శానిటేషన్ ను పరిశీలించారు. అలాగే పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధించిన అధికారులు, సిబ్బంది ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అక్షరాభ్యాసాలు



**బొబ్బిలి, జూన్ 12: మేజర్ న్యూస్:** పట్టణం లోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగిందనిఆయా అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు.ఈ మేరకు 7, 9 , 16, 18 వ వార్డు లు టీచర్స్ సునీత, ఉమ, శ్రీదేవి, భారతి, కామేశ్వరి, రజిత, రేవతి, లక్ష్మి, రోజా,కళ్యాణి, వసంత టీచర్స్ తెలిపారు ఆయా కేంద్రాల్లో.10 మంది పిల్ల ల కి పురోహితుని తో అక్షర బ్యాసాలు చేశామని తెలిపారు.

## ఘనంగా జనసేన నాయకులు అవనాపు విక్రమ్ జన్మదిన వేడుకలు



**విజయనగరం టౌన్, జూన్ 12, మేజర్ న్యూస్:** జనసేన నాయకులు అవనాపు విక్రమ్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం విజయనగరం జిల్లా కేంద్రంలోని బాలాజి నగర్ లో ఆయన తన క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకల్లో భాగంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈ శిభిరాన్ని జనసేన నాయకులు డాక్టర్ అవనాపు భావన ప్రారంభించారు. తమ ప్రియతమ నేత పుట్టిన రోజును పురష్కరించుకుని తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన జనసేన శ్రేణులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. స్వచ్ఛంద రక్తదాతలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం అవనాపు విక్రమ్ తన క్యాంపు కార్యాలయ ఆవరణలో అభిమానులు , కుటుంబ సభ్యులతో కలసి మొక్కలను నాటారు. అనంతరం తలసేమియా వ్యాధిగ్రస్తుల సమక్షంలో అవనాపు విక్రమ్ కేక్ కట్ చేసి, తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. బాధితులకు పౌష్టికాహార కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా నిరతి, సామాజిక స్పృహ కలిగిన జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. తలసేమియా బాధితుల సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తన జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని మొక్కలు నాటడం, పేదలకు అన్నదానం, బియ్యం పంపిణీ, తలసేమియా వ్యాధి బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన జనసేన శ్రేణులను, అభిమానులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మెగా ఫ్యామిలీ సీనియర్ అభిమానులు, కూటమి నాయకులు, వివిద సంస్థల ప్రతినిధులు, నగర ప్రముఖులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు అవనాపు విక్రమ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు , విక్రమ్ అభిమానులు పాల్గొన్నారు.

## పసుపు విత్తనాలుకు దరఖాస్తు చేసుకోండి

**సీతంపేట జూన్ 12 మేజర్ న్యూస్:** ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు – గిరిజన ఉప ప్రణాళిక పథకం2020–21 క్రింద సమగ్ర పసుపు అభివృద్ధి ప్రాజెక్ట్ 2025 –26 సంవత్సరం గాను సీతంపేట పరిధిలో ఉన్నటువంటి 20 టి ఎస్ పి మండలాల్లో(శ్రీకాకుళం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలు )నూతనంగా పసుపు పంటను సాగు చేయుటకు ఆసక్తి కలిగిన గిరిజన రైతులు మీ దగ్గర్లో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా పసుపు విత్తనం తీసుకొనుటకు దరఖాస్తు చేసుకోగలరు ఈ పథకం కింద 90 శాతం రాయితీతో నూతన పసుపు వంగడాలు అయినా రోమ /ప్రగతి /సేలం రకాలు అందించడం జరుగుతుంది దీంతో భాగంగా 90% రాయితీ తో ఆర్గానిక్ ఎరువులు , బ్యాటరీ స్ప్రేయర్, పసుపు ఆరబెట్టుకోవడానికి పరదాలు, ప్లాస్టిక్ క్రేట్స్ , పసుపు ఉడకబెట్టుకోవడానికి బాయిలర్సు మరియు పసుపు పాలిష్ మిషన్లు ఇవ్వడం జరుగుతుంది కావున ఆసక్తి కలిగిన గిరిజన రైతులు సమగ్ర పసుపు అభివృద్ధి పథకమునకు దరఖాస్తును ఈనెల జూన్20 తేదీ లోగా సంబంధిత రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చెయ్యవలసిందిగా కోరడమైనది .

## కూటమి ఏడాది పాలన ప్రజానురంజకం

### నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన



**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ఏడాది పాలన ప్రజారంజకముగా కొనసాగిందని నరసన్నపేట నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన అన్నారు. కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమము, అభివృద్ధి సమపాలలో ముందుకు తీసుకుపోతున్న కూటమి ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలలో 142 హామీలను అమలు చేసి, సుస్థిర అభివృద్ధి తో పాటు సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వ పనితీరును అందరూ అభినందించాల్సిందే అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనాకాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచిందని, సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ పార్టీ నాయకులు శిమ్మ చంద్రశేఖర రావు, బైరి భాస్కరరావు, మిరియపల్లి వెంకటప్పల నాయుడు, కత్తిరి వెంకటరమణ, ధర్మాన తేజ్ కుమార్, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, బోయిన సతీష్, బలగ ప్రహర్ష, మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**కోటబొమ్మాళి, మే 12, మేజర్‌న్యూస్:** మండలం కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లును గురువారం స్థానిక తెలుగుదేశం నేతలు పంపిణీ చేశారు. పాఠశాలలు తెరుచుకునే మొదటి రోజే విద్యార్థులకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న దృఢ సంకల్పంతో అందజేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పేరుతో స్కూల్ బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల ఏకరూపదుస్తులు, బూట్లు ఇతర సామగ్రి పంపిణీ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునగవలస శ్రీనివాస రావు, స్కూల్ కమిటీ చైర్మన్ మక్క నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మక్క లక్ష్మణరావు, కింజరాపు యువసేన సభ్యులు ధర్మాన నాగరాజు, జీరు రామకృష్ణ, దాసరి కృష్ణవర్ధన్, సిరిపిల్లి అప్పన్న తదితరులు పాల్గున్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం పట్ల రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి

**శ్రీకాకుళం, జూన్ 12, మేజర్‌న్యూస్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఈ విషాద ఘటన గురించి తెలుసుకొని షాక్‌కు లోనయ్యానని, బాధితుల పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై షాక్‌కి గురయ్యాను, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాను. పరిస్థితిని వ్యక్తిగతంగా సమీక్షిస్తున్నాను. విమానయాన శాఖతో పాటు అత్యవసర సేవా విభాగాలను అప్రమత్తం చేయాలని ఆదేశించాను. సహాయక చర్యలు వేగంగా చేపట్టేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపాను" అని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘటనకు స్పందనగా రక్షణ బృందాలు ఘటన స్థలానికి చేరాయని తెలిపారు. వైద్య సహాయం, రిలీఫ్ చర్యల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. "బాధితులు, వారి కుటుంబాల కోసం నా ప్రార్థనలు. ఈ క్లిష్ట సమయంలో వారికి మేమంతా అండగా ఉన్నాం" అని ట్వీట్‌లో తెలిపారు.

## ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రెడ్డి సతీష్ కుమార్




**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము గ్రామానికి చెందిన యువ రైతు రెడ్డి సతీష్ కుమార్ రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. గుంటూరు లామ్ లోని ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో నిర్వహించిన 62వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు గురువారం సతీష్ కుమార్ కు సన్మానించి అవార్డు అందజేశారు. జమ్ము గ్రామానికి చెందిన రెడ్డి సతీష్ కుమార్ ఉన్నత విద్యను అభ్యసించారు. తను చదువుకున్న చదువుకు ఉన్నత ఉద్యోగాన్ని సాధించారు. కొన్నాళ్లపాటు ఉద్యోగ జీవితాన్ని గడిపి, వ్యవసాయరంగం పై ఉన్న మక్కువతో ఉద్యోగాన్ని వదిలి వ్యవసాయ రంగం వైపు దృష్టిసారించి స్వయంగా కర్షక అవతారం ఎత్తారు. స్వయంగా పొలం పనులు నిర్వహిస్తూ, వ్యవసాయ పనులను ఇష్టంతో కొనసాగిస్తున్నారు. నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన రెడ్డి సతీష్ కుమార్ తన వ్యవసాయ క్షేత్రంలో వినూత్న ఆలోచనలతో, నూతనమైన పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయాన్ని ముందుకు సాగిస్తున్నారు. వ్యవసాయం కష్టం అనుకునే ఈ రోజుల్లో వ్యవసాయాన్ని ఇష్టంతో నిర్వహిస్తూ నేటి యువతరానికి, రైతులకు ఆదర్శంగా నిలుస్తూ వ్యవసాయ రంగంలో ఎంతో కృషి చేస్తున్నారు. సతీష్ కుమార్ ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ రైతుగా ఎంపిక చేయడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఔత్సాహిక యువరైతు సతీష్ కుమార్ ను నరసన్నపేట నియోజకవర్గ నాయకులు, ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## మత్స్యకారుల రక్షణకు స్ఫూర్తి ఫౌండేషన్

### పోలాకిలో లైఫ్ జాకెట్ల పంపిణీ




**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలం రాజారాంపురం, గుప్పెడుపేట గ్రామంలో మత్స్యకారుల రక్షణ కోసం హైదరాబాద్ కి చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ అండగా నిలిచింది. వేటకు వెళ్లే మత్స్యకారుల రక్షణ కొరకు లైఫ్ జాకెట్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం, గురువారం చేపట్టింది. సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని, సుమారు రెండువందల మత్స్యకారులకు జాకెట్ల పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవియాల్ ఉయ్యూరు ఆలోచనల మేరకు శ్రీకాకుళం జిల్లాలో సేవలందించాలన్నారని, మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మీ అందరి భద్రత కోసం లైఫ్ జాకెట్లను అందిస్తున్నామన్నారు. మీరు వేటకు వెళ్ళేటప్పుడు కుటుంబాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని, క్లిష్టమైన సమయాలలో గాని, తుఫాన్ హెచ్చరిక సందర్భాలలో గాని, సమయాలోచనతో వేటకు వెళ్లరాదన్నారు. అలాగే నలుగురు విద్యార్థులను తమ సంస్థ ద్వారా గత మూడు సంవత్సరాల నుంచి ఒక ప్రైవేటు విద్యాసంస్థలో చదివించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, సాయమ్మ, శ్రీకాకుళం జిల్లా కోఆర్డినేటర్ వరప్రసాద్.పొట్నూరు, డాక్టర్ బ్రహ్మం, లుకలాపు రంజిత్ కుమార్, తంగి కృష్ణ, గ్రామాల పెద్దలు వ్యాపార ధర్మారావు, కోడ.తాతారావు, మైలపిల్లి త్రినాథ్, వెంకు నాయుడు, ఉప్పాడ అప్పల రెడ్డి, కోడ లక్ష్మీపతి, నందుపిల్లి దండాసి, కూర్మారావు, మూర్తి, నారాయణరావు, రామారావు, దుమ్ము సత్యనారాయణ, కుందు సాయి,హరినాథ్, రంజిత్,జగదీష్, పాల్గొన్నారు.

## కూటమి పాలనతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి

### -అందరూ కలిసికట్టుగా పని చేద్దాం

### -ఏడాది పాలన విజయోత్సవ సభలో నాయకులు వెల్లడి



**ఆమదాలవలస, జూన్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో విజయోత్సవ సభను కూటమి నాయకులు గురువారం నిర్వహించారు. ఆముదావలస పట్టణ టిడిపి కార్యాలయం వద్ద ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గడిచిన ఐదేళ్ల పరిపాలనకు ప్రజలు విముక్తి కలిగించి, సుపరిపాలనకు నాంది పలికారని తెలిపారు. అవినీతి పరిపాలన అంతం చేసి, కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే స్వయంగా ఏర్పాటు చేసుకున్నారని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ తెలియజేశారు. ఏడాది పాలనలోనే సూపర్ సిక్స్ అమలు చేసి ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ముఖ్య కారకుడు జగన్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ అన్నారు. గత వైసిపి పాలనలో జరిగిన దురాగతాలపై ప్రజలను ఆదుకునేందుకు అన్ని వర్గాలు ఏకం కావాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు సమిష్టిగా కూటమిని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. అందరూ సమన్వయంతో వ్యవహరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ బావుటా ఎగుర వేయగలమని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్ అన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే రవికుమార్ సమిష్టి నాయకత్వం ద్వారా రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని తెలిపారు. కార్యకర్తలు సభా సాంప్రదాయాలను పాటించి గౌరవ మర్యాదలను పెంపొందించుకోవాలని వివరించారు. మున్ముందు కార్యకర్తలకు అందుబాటులో నాయకత్వం ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించిందని వైసీపీ వారి విధానాల ద్వారా రాష్ట్రం వెనుకబాటుతనానికి గురైందని రాష్ట్ర లీగల్ సెల్ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. అనేక రంగాల్లో రాష్ట్రం వెనుకబడి ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి ప్రజలతో మమేకమై ఉండాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టి పోరాటంతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవైనా కూటమి విజయం సాధించేలా ఉండాలన్నారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సూరపు నాయుడు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరిన విధంగా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ స్థాయి సంఘాల ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొని ఏడాది పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## 16వ తేదీలోగా అడ్మిషన్ పొందాలి: ప్రిన్సిపల్ పైడి ప్రవీణ



**పోలాకి, జూన్ 12, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల కళాశాలలో ఆరువ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థులు 16వ తేదీలోగా అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. 16వ తేదీ తర్వాత అడ్మిషన్లు రద్దు చేయబడతాయని ఆమె అన్నారు. విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఈదుల వలస మోడల్ స్కూల్ కార్యాలయానికి సంప్రదించవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. మోడల్ స్కూల్, కళాశాలలో మిగులు సీట్లు భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని, ఈనెల 20వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 24వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

## వాడ్రపల్లి హెచ్ఎం గా అచ్యుతరావు



**దేవరాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రా పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ కి నూతనంగా ప్రధాన ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టినటువంటి అచ్యుత్ రావు మాస్టర్ ని మర్యాదపూర్వకంగా గ్రామ పెద్దలు స్వాగతం పలికారు,అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర సింగ్రరావు మాట్లాడుతూ గతంలో కన్నా హైస్కూల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని, చదువుతోపాటు క్రమశిక్షణ, మా గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని, మా నుంచి మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారుతెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆడారి బాలాజీ జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి శివాజీ,గుబ్బల సత్యనారాయణ, తురాయిమోహన్ మద్దాల నర్సింగరావు సూరిబాబు రాము నూక సత్యవతి,తదితరులు పాల్గొన్నారు.

## మండలములో పలువురు అధికారులు బదిలీ

**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో పలువురు అధికారులు గురువారం బదిలీ అయ్యారు. ఇక్కడ తహసీల్దార్ గా పనిచేస్తున్న బి. వెంకటరమణ మాకవరపాలెం బదిలీ అయ్యారు. రీ సర్వే డిటి నానాజీ ఎలమంచిలి రెవెన్యూ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఎం ఆర్ ఐ సతీష్ అనకాపల్లి కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. తహసీల్దార్ కార్యాలయ అటెండర్ వెంకటలక్ష్మి రోలుగుంట మండల తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి. రూప చోడవరం అగ్రికల్చర్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు.

## ఫార్మా కంపెనీలో విష గ్యాస్ లీకై మునగపాక యువకుడు మృతి



**మునగపాక, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన శరగడం కుమార్ (30) పరవాడ ఫార్మా కంపెనీలో ఎస్ ఎస్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లో సేఫ్టీ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్నాడు, బుధవారం అర్ధరాత్రి విష గ్యాస్ లీకై అక్కడే విధులు నిర్వహిస్తున్న సేఫ్టీ మేనేజర్ పరిమి చంద్రశేఖర్, సరగడం కుమార్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు, చనిపోయిన మృత దేహాలను విశాఖ కేజీహెచ్ కు తరలించారు, విషయం తెలిసిన వెంటనే మునగపాక గ్రామం నుంచి అధిక సంఖ్యలో యువకులు తరలి వెళ్లారు, అలాగే వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డెడ ప్రసాద్, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా నిర్వాహించిన మరిదిమాంబ పండగ



**అచ్చుతాపురం, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో ఉప్పవరం గ్రామంలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు అమ్మవారికి గ్రామ ప్రజలందరూ సారె ఊరేగింపుతో బయలుదేరి అమ్మవారి ఆలయం వద్ద ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు

## అట్టహాసంగా టిడిపి ప్రభుత్వ మొదటి బర్త్ డే వేడుకలు



**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** టిడిపి ప్రభుత్వ మొదటి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక గెంజివారి రామాలయంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి పెన్షన్లు మొత్తం పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ ల పథకాలు అమలు చేస్తున్నామన్నారు ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలలో భాగంగా ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. మిగిలిన పథకాలు ప్రాధాన్యత క్రమంగా అమలు చేసి తీరుతామన్నారు. తమ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఇసుక,మట్టి పై ఆంక్షలు ఎత్తివేయడం వల్ల భవన నిర్మాణ రంగం వేగం పుంజుకుందని తెలిపారు. అలాగే రైతులు కు మేలు జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ రాజన కొండ నాయుడు , బంటు శీను, గల్లా నాని బాబు, పులగాయల గోవిందా, కోమటి శంకర్రావు జెర్రిపోతుల రాంబాబు గొర్లె శ్రీను, వజ్రపు వెంకట నరసింహమూర్తి, గొర్లె సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేసిన పట్టణ పోలీసులు

### రాష్ డ్రైవింగ్ యువకులకు ప్రత్యేక కౌన్సిలింగ్



**నర్సీపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్: నర్సీపట్నంలో** పట్టణ పోలీసులు గురువారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ జి గోవిందరావు మాట్లాడుతూ, నర్సీపట్నం డి.ఎస్.పి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం పట్టణంలో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ వాహనదారులకు అపరాధ రుసుము విధించడమే కాక కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ముఖ్యంగా రాష్ డ్రైవింగ్ చేస్తున్న యువకులకు సజావుగా, మరియు సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులపై ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జె రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీ అయిన తహసీల్దార్ కు ఘనంగా వీడ్కోలు




**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** బదిలీ అయిన తహసీల్దార్ బి. వెంకటరమణ కు రెవెన్యూ సిబ్బంది గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి, సిబ్బంది కి శాఖపరమైన సమస్యలు తొలగింపుకు, రీ సర్వే , రెవెన్యూ గ్రామ సభలో విజయవంతనికి, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూ సంబంధిత సమస్యలు పరిష్కరించడం , ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ఫిర్యాదులను సత్వరం పరిష్కరించడం లోను, దొండపూడి మేడివాడ గొంప గ్రామాలలో భూముల రీ సర్వే ఎటువంటి వివాదాలు తలెత్తకుండా కొనసాగింపుకు తాసిల్దార్ వెంకటరమణ చేసిన కృషి అమోఘమని పలువురు ఉద్యోగులు కొనియాడారు. గత ఏడాది సెప్టెంబర్ 24న రావికమతం తాసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయన తక్కువ సమయంలోనే నర్సీపట్నం డివిజన్ స్థాయిలను, జిల్లాస్థాయి అధికారులలోనూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ తన ఏడు నెలల పదవి కాలంలో తనకు సహకరించిన గ్రామ రెవెన్యూ సహాయకులు, వీఆర్వోలు, రి సర్వే డిటి, డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్, తదితర ఆఫీస్ స్టాప్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న 'నాయుడమ్మ'

- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ సీఎం రమేష్
- నాయుడమ్మ చేరిక పట్ల మండల బిజెపి శ్రేణులు హర్షాతిరేకాలు



**దేవరాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలానికి చెందిన సీనియర్ నాయకురాలు ఆవుగడ్డ సత్యవేణి(నాయుడమ్మ) బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీలో కీలకంగా వ్యవహరించిన నాయుడమ్మ ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసారు. తాజాగా అనకాపల్లిలో స్థానిక ఎంపీ సీఎం రమేష్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఎంపీ ఆమెకు పార్టీ కండువాను వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయుడమ్మ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రం, దేశంలో చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి, సంస్కరణలకు ఆకర్షితురాలునై బీజేపీలో చేరానన్నారు. దేవరాపల్లి మండలంలో స్థానిక బిజెపి నాయకులుతో కలిసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తానని నాయుడమ్మ స్పష్టం చేశారు. తనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ సీఎం రమేష్ కు, బిజెపి జిల్లా, మండల స్థాయి నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో మొదటి విడత స్ప్రేయింగ్ పనులు పూర్తి

### సబ్ యూనిట్ అధికారి. కన్నబాబు




చింతపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్: చింతపల్లి ఏజెన్సీ లోని ,7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోని, ఎంపిక చేసిన గ్రామాల్లో మొదటి విడత దోమల మందు పిచికారి (స్ప్రేయింగ్) పనులు పూర్తి అయ్యాయని, సీలేరు సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు తెలిపారు ఈ సందర్భం గా ఆయన మాట్లా దారు.జిల్లా మలేరియా అధికారుల ఆదేశాల మేరకు ఏప్రిల్ 15 వ తేదీ నుండి ఈ దోమల మందు పిచికారి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.సబ్ యూనిట్ పరిధిలోని ఎంపిక చేసిన 7 పి హెచ్ సి.ల లో సీలేరు దారకొండ, సప్పర్ల, గూడెం కొత్త వీధి, పెదవలస, జర్రెల పి హెచ్ సి లు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా 10 సచివాల యాల పరిధి లోని 131 గ్రామాల్లో ఏ సి ఎం 5 % దోమల మందు పిచికారి పనులు ఆసరాద గ్రామంలో నిర్వ హించిన స్ప్రేయింగ్ పనులతో మొదటి విడత పూర్తి అయింద న్నారు.ఈ మేరకు ఏప్రిల్ 15 న ప్రారంభించిన ఈ పిచికారి పనులు (స్ప్రేయింగ్) జూన్ 15 వ తేదీ లోగా పూర్తి చేయాలని తమ శాఖ ఉన్న తాధికారులు నిర్ణయించారని ఆయన తెలిపారు.ఈ క్రమం లో జిల్లా మలేరియా ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగానే మొదటి విడత దోమల మందు పిచికారి పనులు నిర్దేశించిన సమయానికే పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మొదటి విడత దోమల మందు పిచికారి పనులకు సహకరించిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బందికి, ఆశా కార్య కర్తలకు, దోమల మందు పిచికారి పనుల్లో సహకరించిన గ్రామస్తులకు ,వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియ జేశా రు. ఈ నేపథ్యంలో దోమల మందు పిచికారి చేసిన గోడలపై అలకడం, సున్నం వేయడం వంటి పనులు చేయ రాదని ఈ సందర్భంగా గృహ యజమానులను ఆయన కోరారు.

# అంగన్వాడీ లో అక్షరాభ్యాసం



కొత్తూరు, జూన్ 12, మేజర్‌న్యూస్: కొత్తూరు మండల కేంద్రం లో గల అంగన్వాడీ కేంద్రంలో పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజున మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు పిల్లలు చేత అక్షరాభ్యాసం చేశారు. ఆయన మాట్లాడు బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాట శాలల్లో చేర్పించాలని ఆయన పిల్లలు తల్లిదండ్రులకు కోరారు. మొదటి రోజుల పలువురు పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించారు. ఆయనతో సహా మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి హైస్కూల్ హెచ్ఎంగా ఉమ



దేవరాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా సిహెచ్ ఉమ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన బి పడాలదాస్ చింతపల్లి ప్రాంతానికి బదిలీ కావడంతో విశాఖపట్టణం నుంచి ఉమ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా నియ మితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల, విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్థానికంగా ఉండి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు పని చేస్తానన్నారు. అనంతరం ఆమె స్థానిక పెద్దలను, నాయకులను, ఉపాధ్యాయ సిబ్బందిని కలిసి పరిచయం చేసుకున్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది సందర్భంగా కేక్ కటింగ్



వి మాడుగుల, జూన్ 12, మేజర్‌న్యూస్: మాడుగుల గ్రామంలో మాడుగుల కూటమి నాయకులు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు మాడుగుల లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో మాడుగు ల లో కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాడుగుల మాజీ ఎంపీపీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ లెక్కల కాశీ బాబు నందరావు సన్యాసిరావు మజ్జి లక్ష్మణరావు మజ్జి బాబ్జి మరు వాడ ఈశ్వరరావు యన్నం శెట్టి. సత్యారావు రంజిత్ వర్మ మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూర్యనారాయణ వర్మ పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పలువురు కూటమి నాయకులు పాల్గొని కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కోసం నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మహిళలు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిడిజాల పంచాయతీ పరిధిలో 16 లక్షలతో రోడ్లు పనులు



ఆనందపురం, జూన్ 12, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం గిడిజాల సీతమ్మ వారి వీధిలో గ్రామపంచాయతీ నిధులతొ 16 లక్షల రూపాయలతో రోడ్లు పనులకు గురువారం స్థానిక నాయకులు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. చాలా కాలం నుండి రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ ఎండిఓ సత్యనారాయణ, మండల ఇంజనీర్ శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచ్ శినగం అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు షినగం. రామకృష్ణ, మాజీ సర్పంచ్ కోరాడ రాము, నాయకులు కోరాడ వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



అరకులోయ, జూన్ 12, మేజర్‌న్యూస్: అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అరకులోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ 242 మంది ప్రయాణికులతో లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలి పోయిందనే వార్త తనను ఎంతగానో ఆవేదనకు గురి చేసిందని విచారం వ్యక్తం చేశారు.విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడం చాలా బాధాకరమంటూ మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల్లో 230 మంది ప్రయాణికులతో సహా 12 మంది ఎయిర్ ఇండియా విమానం సిబ్బంది ఉన్నట్లు తెలిసిందన్నారు.

# సమ్మెను జయప్రదం చేయాలి




(నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు)

అరకులోయ, జూన్ 12, మేజర్‌న్యూస్: వచ్చేనెల 19వ తేదీన నిర్వహించ తలపెట్టిన సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు జె.భగత్ రాం కోరారు.స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు సూచనల మేరకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గురువారం ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు జె.భగత్ రాం మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ ను వ్యతిరేకిస్తూ వచ్చే నెల మూడో వారంలో సమ్మె చేపడుతున్నామన్నారు.అన్ని కార్మిక సంఘాల నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు సమ్మెబాట పడుతున్నట్లు ఆయన చెప్పారు.మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలవారీగా వేతనాలు చెల్లించాలని,కనీస వేతనాలు అమలు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగుతున్నట్లు ఆయన తెలిపారు.రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు భగత్ రాం తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం నాయకులు దామోదర్,కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అవినాష్



ఆనందపురం, జూన్ 12, మేజర్‌న్యూస్: అవినాష్ గతంలో విశాఖ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి విభాగంలో నిర్వర్తించారు. ఈయనను మండల డిప్యూటీ తాసిల్దార్ చేతన్ కుమార్ కుమార్ వీఆర్వోలు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ రీటా భీమిలి ఆర్డిఓ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్ గా బదిలీపై వెళ్లారు.

## ఎల్ కోట తహసిల్దారుకు  ఘన వీడ్కోలు



**లక్కవరపుకోట జూన్ 12  మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల తాసిల్దారుగా పనిచేసిన ప్రసాదరావు జనరల్ ట్రాన్స్ఫర్ లో భాగంగా బదిలీ కావడంతో ఆయనకు తాహా సిల్దార్ కార్యాలయం సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాద్ రావు ను దుశాలవతో సన్మానించారు ప్రసాదరావు వచ్చి ఏడాది కాలంలో  ఎంతో నిబద్ధతతో పనిచేసారని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారిని ఎటువంటి సమస్య వచ్చిన ఉద్యోగులకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఆ సమస్య పరిష్కారానికి అండగా నిలబడే వారిని అకస్మాత్తుగా బదిలీ అవ్వడం కొంచెం బాధాకరంగా ఉందని ఉద్యోగులు అన్నారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎక్కువ సమయం  కార్యాలయంలోనే ఉండేవారని అటు ఉద్యోగులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ  తక్కువ కాలంలోనే ఆయన అందరికీ సుపరిచితం అయిపోయారని వ క్తులు అన్నారు బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సాధారణమైనదని ఎక్కడికి బదిలీ చేసిన తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని తాసిల్దారు అన్నారు  ఎల్ కోట  ప్రజలు నాయకులు చాలా మంచివారిని అధికారులు అంటే గౌరవించడం వారికి వచ్చిన సమస్యను వివరించడం వలన  ప్రశాంత వాతావరణంలోఏడాది గడచి పోయింది అన్నారు  బదిలీ కావడం కొంత భాదగా వున్నా ఉన్నత అధికారుల ఆదేశం ప్రకారం బదిలీ కావడం తప్పదు అన్నారు  ఈ కార్యక్రమంలో డిటి రమేష్ సి  ఎస్ డి టి విజయలక్ష్మి ఆర్ ఐ సన్యాసి రావు సీనియర్అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ విఆర్ఓ లువి  ఆర్ ఏ లు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి



**మెలియాపుట్టి, జూన్ 12, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అఫ్షోర్ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయాలని నిర్వాసితులు సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగరాజు సింహచలం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని చీపురుపల్లి కేంద్రంలో 22 రోజు ఆఫ్షోర్ నిర్వాసితులు రిలేదీక్షలు వారు  సంఘీభావం తెలియజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేయటంలో పాలకులు నిర్లక్ష్యం చేయడం అన్యాయమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫ్సోర్ నిర్వాసితులు పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిర్వాశితులు హక్కులు సాధనకోసం నిర్వాసితులు ఐక్య పోరా టాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫ్సోర్ నిర్వాసితులు సంఘం నాయకులు సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు, కొక్కిరి కిరణ్, పోలాకి వెంకటరమణ, నందిగాం ఉమాశంకర్ దొర, శంకర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటాం:  మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూన్ 12: మేజర్ న్యూస్:** పారిశుధ్య పనులు పై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం సంబంధించిన సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలు మరియు పబ్లిక్ హెల్త్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది పారిశుధ్య సిబ్బంది ఉన్నది, వారికి ఏ విధంగా విధులను కేటాయించారు, ఎన్ని వాహనములు ఉన్నది, వాటి ద్వారా ఏవిధంగా చెత్తను సేకరిస్తున్నదీ అడిగి తెలుసుకున్న చైర్ పర్సన్ పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో పూర్తి వైఫల్యం కనబడుతుందని, పారిశుధ్య సిబ్బంది మరియు సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు  ఎవరు సరిగా విధులు నిర్వహించడం లేదని తెలియజేశారు. గతంలో కన్నా మెరుగుగా ఉండవలసిన నిర్వహణ ఇప్పుడు పూర్తి అద్వానంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది రెండు పూటలు చెత్తలను సేకరించేలా చూడాలని, నైట్ శానిటేషన్ సైతం నిర్వహించాలని వాటిపై శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సేక్రటరీలకు మరియు పబ్లిక్ హెల్త్ మేస్త్రీలకు పూర్తి పర్యవేక్షణ ఉండాలని, కాలువలలో సిల్టు తొలగించాలని, రోడ్డుల ప్రక్కన ఉన్న బెర్ములను తొలగించి నీరు కాలువలలోకి పారే విధంగా చూడాలని, డ్రైన్ బ్లాకులను గుర్తించి వెంటనే తొలగించాలని చెప్పారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా మేజర్ డ్రైన్ల అవుట్ లెట్లను క్లియర్ చేయించాలని తెలియజేశారు. ప్రతిరోజూ వార్డులలో స్ప్రేయింగ్ మరియు ఫాగింగ్ జరిగేలా చూడాలని తెలియజేశారు. పట్టణ పరిధిలో ఆవుల పెంపకందారులు వీధులలో విచ్చలవిడిగా విడిచిపెడుతున్నారని అలాంటి వారిని గుర్తించి జరిమానాలు విధించాలని మరియు కేసులు నమోదు చేయాలని తెలియజేశారు. వీధి కుక్కలను నిర్మూలించాలని ఆదేశించారు. హెల్త్ సెక్రటరీలు ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలని, వార్డులలో స్లం ఏరియాలలో జ్వర పరీక్షలు నిర్వహించాలని, మలేరియా మరియు డెంగ్యు వంటి వ్యాధులు ప్రబలకుండా చూడాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అన్ని సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలు మరియు పబ్లిక్ హెల్త్ సిబ్బంది, పర్యావరణ ఇంజనీరు, శానిటరీ ఇనస్పెక్టరు, మునిసిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి  పాల్గొన్నారు.

## రిమాండ్ లో ఉన్న అప్పలనాయుడుని పోలీస్ కస్టడీలో విచారణ

**ఆనందపురం, జూన్ 12, మేజర్న్యూస్:** ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడును పోలీస్ కస్టడీలో విచారణ చేపట్టారు. గత నెల 31న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అతన్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన విషయం తెలిసిందే. గురువారం ఆయనను పోలీస్ కస్టడీలోకి తీసుకుని ఆనందపురం పోలీస్ స్టేషన్లో ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. విశాఖపట్నం రామటాకీస్ ప్రాంతానికి చెందిన దళిత మహిళ కుంచంగి లక్ష్మి చేసిన ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. అప్పలనాయుడు ఆమెకు భూమి ఇస్తానని మోసం చేసి రూ. 97 లక్షలు తీసుకుని గత నాలుగు సంవత్సరాలుగా ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వకుండా మానసికంగా హింసిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు అప్పలనాయుడు భార్య శ్రీదేవితో కలిసి అరెస్టు అయ్యారు. విచారణలో లక్ష్మి వద్ద నుంచి రూ. 97 లక్షలు తీసుకున్నానని అప్పలనాయుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో పాటు, మరికొన్ని ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు కూడా దర్యాప్తులో బయటపడ్డాయని పేర్కొన్నారు. లాయర్ సమక్షంలో జరిపిన విచారణ అనంతరం అప్పలనాయుడిని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులో ఇంకా కొన్ని కీలక అంశాలపై దర్యాప్తు అవసరముండడంతో, ఒక్క రోజు పోలీస్ కస్టడీ కోరినట్లు పోలీసులు వెల్లడించారు.

## బాలలు బడిలోనే ఉండాలి

### న్యాయమూర్తి యు.మాధురి.



**పలాస, జూన్ 12, మేజర్న్యూస్:** బాలలు అందరూ బడిలోనే ఉండాలని, పరిశ్రమలో వారికి స్థానం ఉండకూడదని పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి యు.మాధురి కోరారు. పలాస మండల న్యాయ సేవా సంస్థ మరియు జూనియర్ సివిల్ జడ్జి అయిన మాధురి అధ్యక్షతన గురువారం కాశీబుగ్గలో గల బాలసదన్ లో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలందరూ బడిలో ఉండాలని,వీధుల్లోను, పనుల్లోనూ కాదని అందుకనే ఈ కార్యక్రమం బాలల వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎక్కడైనా బాలలు కనిపిస్తే ఐదు సంవత్సరాలు లోపు వరకు స్థానిక అంగన్వాడి కేంద్రాల్లోనూ, ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి కే ఆర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు, ట్రెజరర్ వి రవికుమార్, లోకేష్, తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి , ఎంఈఓ శ్రీనివాస్, పారా లీగల్ వాలంటరీ సునీల్ కుమార్, బాలసదను ఇంచార్జ్ సునంద దేవి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం లో అక్షరాభ్యాస కార్యక్రమం

### ఐ సి డి ఎస్.,ఏ సి డి పి ఓ రామలక్ష్మి



**చింతపల్లి, జూన్ 12, మేజర్న్యూస్:** చింతలూరు అంగన్వాడి కేంద్రం లో  సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించినట్లు ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ .ఎం రామలక్ష్మి తెలిపారు. సంపూర్ణ అక్షరాభ్యాసం కార్యక్రమం లో భాగంగా గురువారం చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ, చింతలూరు గ్రామంలోని  అంగ న్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న రెండున్నర నుంచి 3 సంవత్సరాల వయసు గల చిన్నారు లచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్య క్రమం లో అంగన్వాడి సూపర్ వైజర్ గౌరీ, అంగన్వాడి సిబ్బం ది తో పాటు చిన్నారుల తల్లి దండ్రులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకం ప్రారంభం



**అచ్చుతాపురం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా , ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఐ టి మరియు మానవుల వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు లో భాగం గా తల్లికి వందనం పథకం ప్రారంభం శుభ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి, ఏపీఆర్ డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు ఎం ల్ ఏ సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలు మేరకు అచ్యుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ, మాజీ పి ఏ సి స్ చైర్మన్ దేశంశెట్టి ఎల్లయ్య నాయుడు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు ప్రగడ చిన నాగేశ్వరరావు అధర్వంలో దుప్పుతురు ఉపాధి హామీ కార్మికుల సమక్షంలో కేక్ ను కట్ చేసి, ఉపాధి కార్మికులందరికీ అల్పాహారాన్ని ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐ టి మంత్రివర్యులు నారా లోకేష్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు వెళుతుందని చెప్పారు. ఎలక్షన్ లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఈ రోజు తల్లికి వందనం పథకం ప్రారంభించడం. రాష్ట్రంలో ఉన్న తల్లులందరకు ఆనందాన్ని ఇస్తుందన్నారు. ముమ్ముందు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లో పేదరిక నిర్మూలాన్ని చేసి ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో కూటమి తీసుకు వెళ్తుందని చెప్పారు అదేవిధంగా ఈగల్ టీం వారి ఆధర్వంలో డ్రగ్స్ వద్దు స్కిల్స్ ముద్దు అనే నినాదంతో ప్రజలందరకు డ్రగ్స్ ద్వారా యువత ఎలా చెడిపోతున్నారు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రగ్స్ సరఫరాను నియంత్రించి, యువతను మంచి మార్గంలో నడిపించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రగడ కొండలరావు,ప్రగడ చిన కొండలరావు (బుజ్జి ),సత్తిబాబు, దేశంశెట్టి కాసుబాబు(మాజీ స్కూల్ కమిటీ చైర్మన్), శెట్టి గణేష్(ఏ పి బి వి పి సభ్యులు), శెట్టి సత్తిబాబు (జనసేన గ్రామ శాఖ ఉపాధ్యక్షులు)బి. ఈశ్వరరావు, ప్రగడ దుర్గాప్రసాద్ బీజేపీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో ఆధ్యాత్మిక గురువుకి ఘన సన్మానం



**మునగపాక, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోవాడ్రాపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా, పెద రామాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, కార్యకర్త (ధర్మాచార్య) బుద్ధనరసింహమూర్తి చే విద్యార్థులకు మరియు భక్తులకు ఆధ్యాత్మికమైన వాల్మీకి రామాయణ ప్రవచనములను నెల రోజులు పాటు పెతకంశెట్టి రామజోగి నాయుడు ఆధ్వర్యంలో చెప్పించిన సందర్భంగా ముగింపు గురువారం ప్రవచనకర్తను సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో పెతకంశెట్టి రామ జోగి నాయుడు, కొయిలాడ దశావతారం, పి సత్యనారాయణ యోగ మాస్టారు ప్రసంగిస్తూ కార్యక్రమం విశిష్టతను తెలియజేశారు. మనిషి ధర్మం లో నడవడానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్ల వరహా నర్సింగరావు,మల్ల శేషు, మల్ల అప్పలనాయుడు, మల్ల కన్నం నాయుడు, కొణతాలశివరామకృష్ణ, మల్ల రమణమ్మ, పీలా మాధవి, కొయిలాడ రాంబాబు, కాండ్రేగుల రామారావు, కె. నాగరాజు, వై. పారు నాయుడు, ఎం. జగదీశ్వరి, ఎస్. బాలమ్మ, మద్దాల శ్రీను పాల్గొన్నారు.

## యోగాంధ్ర కాదు కార్మికులు, నిర్వాసితులు, మత్స్యకారులు సమస్యలు పరిష్కారం చేయండి!

సీఐటీయూ ఆర్ రాము




**అచ్చుతాపురం, జూన్ 12, మేజర్‌న్యూస్:** కార్మికులు ,నిర్వాసితులు మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము డిమాండ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగ పేరుతో ఎస్సీ జడ్ లో కార్మికుల సమీకరించి పెద్ద ఎత్తున యోగ నిర్వహించారు యోగాల వలన కార్మికుల సమస్యలు పరిష్కారం కావని కేంద్రంలో బిజెపి కార్మిక హక్కులు హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను మరింత శ్రమ దోపిడీ చేసే విధంగా మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో చట్టాలు మారుస్తుంది దాన్ని తూచా తప్పకుండా టిడిపి కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల సవరణ బిల్లు 2005 ద్వారా పనిగంటలను 8 గంటల నుండి 10 గంటలు పెంచుతూ చేసిన సవరణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది ఈ బిల్లు కార్మిక హక్కుల మీద వారి ఆత్మ గౌరవం మీద దాడి ఈ బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలని, పరిశ్రమల చట్టం 1948 సవరిస్తూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, కార్మికుల కు ఎనిమిది గంటలపని ఆయువు పట్టు ఈ సవరణ బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని అపహస్యం చేస్తుంది. టిడిపి ఏడాది పాలన కార్మికులకు నష్టంగా ఉంది మేము అధికారులకు వస్తే కార్మికులకు వేతనాలు పెంచుతామని, నిర్వాసితులు, మత్స్యకారులకు స్థానికులకు 75% ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కి గత 15 సంవత్సరాలుగా వేతన సవరణ చేయకుండా కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి తిండి లేక కడుపు నిండని వారికి పనిగంటలు పెరిగి ఒత్తిడికి గురవుతూ మానసిక ప్రశాంతత లేని వారికి యోగా ఏమి పని చేస్తుందని సమస్యలను పక్కదారి పట్టించడం కోసం యోగ నిర్వహిస్తున్నారని, కార్మికులు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు వెనక్కు తీసుకోవాలని లేదంటే కార్మికులందరూ ఈ విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తారని హెచ్చరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కరి. నాయుడు, ఆర్. సత్తిబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 12, మేజర్‌న్యూస్:** అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తెలిపారు. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం - టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడం అనే వార్త ఎంతగానో ఆవేదనకు గురిచేసింది అని విచారం వ్యక్తం చేశారు. విమానం వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో మహా ప్రమాదం జరిగింది అన్నారు. పౌర విమాన యానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడి తో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు అన్నారు. విమాన ప్రమాదంలో పెద్దసంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతులకు దేశం బాసటగా ఉండాల్సిన అవసరం ఉంది అని బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా భారత ప్రభుత్వం ఆదుకుంటుంది అని తెలియజేశారు.



## ఎన్డీఏ కూటమి ఏడాది పాలనపై సంబరాలు



**దేవరాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి సుపరిపాలనలో తొలి అడుగు పెట్టి ఏడాది అయిన సందర్భంగా మండల కేంద్రం దేవరాపల్లిలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద బాణాసంచా కాల్చి, భారీ కేక్ కట్ చేశారు. అభిమానులకు స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుంచి ఎన్డీఏ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనాకాలంలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ ఇమేజ్ను తిరిగి సాధించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, టిడిపి మండల నాయకులు చల్లా నానాజీ, చల్లా తాతయ్యలు, పూడి సత్యారావు, రెడ్డి అశోక్, సోమిరెడ్డి గోవింద, రెడ్డి బలరాం, కర్రి నాయుడు, కిల్లి గోవింద, పెంటకోట అప్పలనాయుడు, అల్లు శ్రీనివాసరావు, కోటిపల్లి నాయుడు, కిలాడి జ్వాల, పోతల రాజునాయుడు, కడిమి నాగేశ్వరరావు, దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు, చిటిమిరెడ్డి నాయుడు, సబ్బవరపు మాలిబాబు మొసలి పైడిరాజు, శెట్టి మంగరాజు, కొమ్ము శివ, తేడా చిన్నారావు, చిరికి గోవింద, అల్లు అబద్ధం తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించాలి



**మునగపాక, జూన్ 12, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మునగపాక లో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రో చైల్డ్ గ్రూప్ - క్రాఫ్ వారు రూపొందించిన బాలలు పనిచేసే వాతావరణాన్ని కాదు - చదువుకునేవాతావరణాన్ని సృష్టిద్దాం" గోడ పత్రికను మునగపాక ఎస్సై పి ప్రసాద్ రావు, ఎంఈఓ బి శివ నాయుడు చేతులు మీద గా ఆవిష్కరించారు . ఎస్సై ప్రసాదరావు మాట్లాడుతూ భారత దేశం బాల కార్మికులు లేని సమాజం ఏఏర్పడాలి అని అన్నారు. నగరం లో కూడా బాల కార్మికులు పెరుగుతూనే ఉన్నారని ఇందుకు పరిస్కారం ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం ను పూర్తి స్థాయి లో ప్రభుత్వాలు చిత్త సుద్ది తో అమలు చేయడమే అని అన్నారు ప్రభుత్వ శాఖ లా మధ్య సమన్వయము తో ఈ సమస్య ను తగ్గించ వచ్చు న ని స్వంచ్ఛంద సంస్థలు ప్రభుత్వము తో కలసి పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరరావు, టెక్కలి పరుశురాం, ఆడారి సతీష్ మాస్టారు, సి అర్ పి గోవిందా, కానిస్టేబుల్ శివ, రమణ,తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ లక్ష్యం :పిట్ట సురేష్



**భీమునిపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా గురువారం బాలికల ఉన్నత పాఠశాల, చిట్టివలస నందు జరిగిన సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పిట్ట సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఒత్తిడిల బారిన పడకుండా, వారికి అవసరమైన సదుపాయాలన్నీ కల్పించడం అనే సదుద్దేశంతో పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు, డిక్షనరీ, మూడు జతల యూనిఫామ్ లు, బూట్లు, బెల్టు పంపిణీ కార్యక్రమం ప్రారంభించింది. స్కూలు ప్రారంభోత్సవ రోజునే అందించడం గమనార్హం. దీనితో పాటుగా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. పిల్లలకు కావలసిన పుస్తకాలు, బట్టలు, ఫీజులు,మధ్యాహ్న భోజనం, సరిపడినంత క్వాలిఫైడ్ ఉపాధ్యాయ బృందం అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ఈ ప్రాంతానికి, ప్రభుత్వానికి కీర్తిని గడించే బాధ్యత ఇక మీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ అక్రమాని రామనాయుడు, తాటిపూడి అప్పలరాజు, నరవ రామారావు, సత్తిబాబు, పేరయ్య, సూరిబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సందర్భంగా కేక్ కటింగ్



**అక్కయ్యపాలెం, జూన్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయంలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలం పూర్తియిన సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకున్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సీతంపేట జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఉషాకిరణ్ , బోలిశెట్టి సత్యగారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకోని వెళుతున్నారని అన్నారు, నాటి ప్రభుత్వం రాక్షస పాలనా నుండి ప్రజలను అభివృద్ధి మరియు సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు, ఎన్నో కంపెనీలు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టె దిశగా అడుగులు వేస్తున్నాయి అన్నారు, ప్రజలకు మంచి పాలన అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి, ఈస్ట్ ఇంచార్జ్ బొలిశెట్టి సత్యనారాయణ, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ, జనసేన నాయకులు మాసిపోగు రాజు, జీకే, శంకు వెంకటేశ్వరరావు, మత్రివేముల శ్రీనివాసరావు, వీర మహిళలు కొల్లి సింహాచలం, యజ్ఞశ్రీ, శ్రావణి, ఝాన్సీ మరియు జనసేన వివిధ వార్డుల అధ్యక్షులు,వార్డు ఇన్చార్జిలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలు



**మధురవాడ, జూన్ 12, మేజర్‌న్యూస్:** జూన్ 12.మేజర్ న్యూస్.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి,సంక్షేమం లో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు. ఈరోజు 5 వ వార్డ్ బొట్టవానిపాలెం లో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా టిడిపి జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారూ. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు.అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో చాలా వెనుకబడిపోయిందని,విధ్వంసం,కక్షపూరిత పరిపాలన తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలాంటి ఆలోచనలు చేసిన పాపాన పోలేదని, కనీసం అధ్వానంగా ఉన్న రహదారులను సైతం మరమ్మతులు చేయలేదని,ప్రజలుకు ఉపాధి కల్పించే ఎన్నో పారిశ్రామిక సంస్థలను తరిమేసారని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు వేత్తలు భయపడే పరిస్థితికి వచ్చిందని అందువలనే ప్రజలు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గత వైసిపి పార్టీకి తగిన బుద్ధి చెప్పి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో కూటమి కి ఓటు వేసి చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అందులో భాగంగా రాష్ట్రం లోనీ అన్ని ప్రాంతాలలో పూర్తిగా పాడైపోయిన రహదారులు అన్నిటిని పునర్నిర్మించడం జరిగిందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఎన్నో సంక్షేమ పథకాలు కూడా ప్రవేశ పెట్టడం జరిగిందని ముఖ్యంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఈరోజు నుండి తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి రూ.15000 చొప్పున తల్లుల బ్యాంక్ ఖాతాలో వేయడం జరుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు దశలవారీగా ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, బోయి వెంకటరమణ, టిడిపి,జనసేన, బిజెపి అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ,దేవర శివ, నాగరాజు సుబ్బరాజు, టిడిపి వార్డు ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, చలమూరి శ్రీనివాసరావు, టిడిపి మహిళ నాయకులు భోయి రమాదేవి, సరస్వతి, వియ్యపు సునీత, అనిత, ప్రమీల దేవి, అన్నపూర్ణ, కొండపు రాజు, ముచ్చి రామనాయుడు, జోగేశ్వర్ పాత్రో, కంబపు కామరాజు, వంక నూకరాజు, ఓలేటి శ్రావణ్, మోకర రవికుమార్, మదీనా, బొడ్డేపల్లి రంగారావు, కర్మోజు గోవిందరావు, కొత్తల శ్రీనివాసరావు, నారాయణ శెట్టి చక్రపాణి, మాచర్ల నాగేశ్వరరావు, సూర్య, పిడుగు ప్రసాద్, జనసేన నాయకులు సూరిబాబు,శ్రీను,సతీష్,నరేష్,రామకృష్ణ రెడ్డి,అనిల్, బిజెపి నాయకులుఎండ అప్పారావు, తులసి రెడ్డి. పోతిన ప్రసాదు, దుర్గాసి రాము,వీరయ్య టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు పంపిణీ



**భీమునిపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్ నందు విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు మూడు జతలు యూనిఫామ్ దుస్తులను అందరి విద్యార్థులకు శ్రీమతి గంట అప్పలకొండ, మూడో డివిజన్ కార్పొరేటర్ మరియు గంటా నూకరాజు సమక్షంలో శ్రీమతి తిరుమల శ్రీదేవి అధ్యక్షతన నూతనంగా విచ్చేసి ఉన్న ఉపాధ్యాయులు సమక్షంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి గంట అప్పలకొండ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కానుకలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత స్థితిని చేరుకోవాలని విద్యార్థులకు తమ ఆశీస్సులను తెలియజేశారు. శ్రీమతి తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ ఒకప్పటి కన్నా కూడా ఇప్పుడు విద్యార్థుల సంఖ్య టీచర్స్ సంఖ్య కూడా పెరిగినందున రాబోయే టెన్త్ పరీక్షల్లో నూటికి నూరు శాతం సాధించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9, 10 తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వం ఏడాది సందర్భంగా కేక్ కటింగ్



**మధురవాడ, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భం గా ఈ రోజు ఉదయం 11 గం లకు 7వ వార్డు లో వాంబై కాలని అన్నా క్యాంటీన్ దగ్గర టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు గారు ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి కేక్ కట్ చేసి కార్య కర్తలకు స్వీట్ పంచటం జరిగింది. ఈ క్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు గారు 7వ వార్డు సెక్రటరీ కానూరి అచ్యుత్ మహిళా అధ్యక్షురాలు నొడగల భవాని బీజేపీ నాయకులు అప్పారావు నాగోతి శివాజీ నాగోతి సూర్య ప్రకాష్ టీడీపీ శంకర్ మల్లువలస రాము నాగేశ్వర్ రావు కిషోర్ రోజా కొమర కోటేశ్వరరావు రామారావు రాజు టీడీపీ సీనియర్ నాయకులు పోతిన నాయుడు పోతిన బుజ్జి పీసా చిన్నారావు సురేష్ వెంకట లక్ష్మి గ్యాస్ లక్ష్మీ కాంతం వెంకటరమణ ఉప్పు లక్ష్మీ సత్యవతి పిల్లా రాము పిల్ల కృష్ణ మోహన్ టీడీపీ బీజేపీ జేనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

## అభివృద్ధి సంక్షేమంతొ దూసుకుపోతున్న

# టిడిపి కూటమి ప్రభుత్వం



**ఆనందపురం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఆనందపురం కూటమి నాయకులు ఆనందపురం పువ్వుల మార్కెట్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నాయకుల ఆధ్వర్యంలో పూలదండ వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు భీమిలి నియోజవర్గాన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా చేయిస్తున్నారు, అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఏమి చెప్పిందో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి వైపు నడిపిస్తూ, మరోవైపు పింఛని పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రోడ్డుపై గుంతలు పూడ్చివేత, గ్రామాల్లో రోడ్లు, ధాన్యం కొనుగోలు, పొగాకు మామిడి కోకోలు గిట్టుబాటు ధర, విశాఖకు రైల్వే జోన్ మంజూరు మొదలగునివి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గంద్రేటి సోంబాబు, తాత్రాజు అప్పారావు, తర్లవాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, వానపల్లి ముత్యాలరావు, మహంతి శివాజీ.జనసేన మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, అంగటి రాము, ప్రసాద్ పట్నాయక్, లెంక నర్సింగ్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ దృష్టికి బ్లాక్ మెయిల్ బాగోతం

### అభివృద్ధి పనులకు అడ్డంకులు వివరించిన పలాస ఎమ్మెల్యే

### సానుకూలంగా స్పందించిన డీజీపీ




**పలాస, జూన్ 12, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆసరాగా చేసుకుని కొంతమంది లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తున్నారని, పలు శాఖల అధికారులను బెదిరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందాలని కుయుక్తులు పన్నుతున్నారని డీజీపీ హరీష్ గుప్తా దృష్టికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం ఆధారాలతో సహా వివరించారు.అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో కలసి పలు ఆధారాలను ఆయనకు సమర్పించారు.బ్లాక్ మెయిల్ లకు లొంగని వారిపై పలు శాఖల అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం.. కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న వారి జాబితాను ఇప్పటివరకు వారు చేసిన అక్రమాల వివరాలను అందజేశారు.సానుకూలంగా స్పందించిన డీజీపీ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి


### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక




**పలాస, జూన్ 12, మేజర్‌న్యూస్:** వర్షా కాలంలో ప్రతీ ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని పలాస మండలం రెంటి కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మౌనిక కోరారు.గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు శివాలయం ఆవరణంలో కాము,జామ, మారేడు వంటి మొక్కలు గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో నాటారు.ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి అనంతరం ప్రపంచవ్యాప్తంగా అనాధలు పెరిగారని,వీరంతా బాల కార్మికులగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం బాల కార్మికులను గుర్తించి వారికి సరైన వసతులు కల్పించి నాణ్యమైన విద్యను కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదెమ్మ ,పిహెచ్ఎన్ సత్యవతి సూపర్వైజర్లు రిషికేశ్వరరావు, ఈశ్వరమ్మ ,మేరీ బాయ్,రాజేశ్వరి, త్రివేణి భరద్వాజ్ ,నిహారిక ,లీలావతి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా ఎస్ ఎస్ పరిశ్రమలో ప్రమాదం

# ఇద్దరు మృతి ఆందోళనకర స్థితిలో మరో ఉద్యోగి..





**పరవాడ, జూన్ 12, మేజర్‌న్యూస్:** జెఎన్ఫీసీ లోని సాయి శ్రేయాస్ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో బుధవారం అర్ధ రాత్రి సుమారుగా 1:00 గంట సమయంలో ఘటన చోటుచేసుకుంది. సంస్థలో ఈహెచ్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉద్యోగులు పరిమి చంద్రశేఖర్ (32), మేడ్చల్, హైదరాబాద్, సరగడం కుమార్ (25), మునగపాక, మరియు బైడు భైసాల్ (26), ఒడిశా మంగళవారం రాత్రి షిఫ్ట్‌లో విధుల్లో పాల్గొన్న సమయంలో ఎఫ్లుయెంట్ స్టోరేజ్ ట్యాంక్ వద్దకు వెళ్లినపుడు, అక్కడ ఏర్పడిన విషవాయువు ప్రభావానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ట్యాంక్ పక్కన అచేతనంగా పడి ఉన్న స్థితిలో తోటి ఉద్యోగులు గమనించి రామ్కీ అంబులెన్స్ ద్వారా ఫార్మాసిటీ హాస్పిటల్‌కు, అనంతరం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్, శీలానగర్‌కు తరలించారు. అయితే పరిమి చంద్రశేఖర్ మరియు సరగడం కుమార్ మృతిచెందగా, బైడు భైసాల్ తీవ్ర స్థితిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన జరిగిన ప్రదేశానికి పరిశ్రమల శాఖ కాలుష్యంత్రణ అధికారులు చేరుకుని అక్కడ పరిస్థితిని సమీక్షించారు దీనివల్ల ఎంత నష్ట కలుగుతుందనే విషయాన్ని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశీలిస్తున్నారు. మన వైపు ఎస్ఎస్ పరిశ్రమంలో జరిగిన ఘటనపై తహసీల్దార్ అంబేద్కర్, ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పరవాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జునరావు బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రస్తుతం ఈ ఘటనకు కారణమైన అంశాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందనీ తెలిపారు .మృతుల దేహాలపై పోస్ట్‌మార్టం చేసిన తర్వాత, వాటిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారని తెలిపారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు ముందుకు వచ్చారు.

# యువత ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవాలి

### తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి



**పలాస, జూన్ 12, మేజర్‌న్యూస్:** యువతకు ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవాలని అదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి కోరారు.స్థానిక సూర్యతేజ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.

యువతకు కొండంత అండగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ యువత కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

జాబ్ మేళా కి హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. గతంలో అభ్యర్థులు కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉదోగాల కోసం నిరీక్షణ చేయాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యం లో కంపెనీలే మనవద్దకు వచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ దానేటి.

పద్మాజీ కామేశ్వరరావు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ అందిస్తున్నటువంటి కార్యక్రమాలను మరియు యువతలో ఉండాల్సిన నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఈ జాబ్ మేళా కి హాజరైనటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు. అదేవిధంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా సరే దూరం తో సంబంధం లేకుండా అభ్యర్థులకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకావాలని కోరారు.ముందు ఉద్యోగంలో చేరి తర్వాత ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు.

మెగా ఉద్యోగ మేళా కు మంచి స్పందన.ఈ మెగా జాబ్ మేళాకి విశేష స్పందన లభించింది. 15 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించారు.దీనిలో 763 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 263 మంది వివిధ కంపెనీలలో ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విటల్, లొడగల కామేశ్వరరావు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ బి నాగరాజు, మలిపెద్ది.నరేంద్ర కుమార్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.